PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

* ఆంధ్ర సచిత్ర వారపత్రిక *
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుస్తున్నది
ప్రతివారం తప్పక చదవండి!

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53 సంచిక 182

మదరాసు మంగళవారం 4-10-1966 ★★ THE ANDHRA PATRIKA 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు)

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 3347
Grams: Texmotor
TEXMO
ఒక సంవత్సరము గ్యారంటీ.
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1.

తుంగభద్ర దిగువకాల్వలో గండశిలలు: నీటిసరఫరాకు అవరోధం

కుంభవర్షాలు కురిసిన ఫలితం: దైనమైట్లుఉపయోగించి అంతరాయం తొలగింపునకు అధికారుల పూనిక

(స్వకీయ విలేఖరి) కర్నూలు, అక్టోబర్ 3:

కుంభవర్షం కురిసిన ఫలితంగా గండశిలలు తుంగభద్ర దిగువ కాలువలోకి జారిపడి నీటి సరఫరాకు అంతరాయం కలిగింది.

సెప్టెంబర్ 25 వ తేదీ సాయంత్రం ఎమ్మిగనూరులోను ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలలోను కుంభవర్షం కురిసింది. ఇక్కడికి 45 మైళ్ల దూరంలోని గూడెకల్ సమీపంలో ఒక్కొక్కటి 200 ఘనపుటడుగులు మొదలుకొని 14 వేల ఘనపుటడుగులవరకు వున్న పెద్ద పెద్ద బాళ్లు తుంగభద్ర దిగువ కాలువలోకి జారిపడినవి. ఫలితంగా గూడెకల్‌కు దిగువనవున్న ఆయకట్టుకు నీటిసరఫరాకు అంతరాయం కలిగింది.

ఈసమాచారం తెలిసిన వెంటనే శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ సిబ్బంది అక్కడికి పోయి కాల్వలో నీరు ప్రవహించేట్లు చేశారు. కాల్వలో పడిన రాళ్లను ప్రేల్చివేస్తున్నారు. ఆయకట్టుకు నీటి సరఫరా త్వరలో పునరుద్ధరించబడుతుందని కలెక్టరు శ్రీ కె. వి. నటరాజన్ మొన్న యిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

సెప్టెంబర్ 25వ తేదీన ఎమ్మిగనూరులో 2గంటల 20 నిముషాలలో 7 సెంటీమీటర్లకు పైగా వర్షం కురిసింది.

గుంతకల్లు దగ్గర కాకుడిగుట్ట వున్న కొండవరియు కూడావిరిగి కాల్వలో పడింది. ఫలితంగా నీటిసరఫరా ఆగిపోవడమే గాకుండా 100అడుగుల పొడువున ఎడమ గట్టు దెబ్బతిన్నది. కెనాల్ గట్టు వెంట రోడ్డుపై రాళ్ళ పోకలను అంతరాయపరుస్తుంది.

గతవారం కర్నూలు పట్టణంలో భారీ వర్షాలు కురిశాయి.

మార్కాపురం తాలూకాలో మంచినీటి కొరత

పశ్చిమాంధ్ర ప్రాంతాలలోవున్న కర్నూలు జిల్లాలో సెప్టెంబర్ నెలలో విస్తారంగా వర్షాలు కురిశాయని, అయినప్పటికీ మార్కాపురం తాలూకాలో ముఖ్యంగా కొన్ని గ్రామాలలో ముఖ్యంగా కొలుకుల గ్రామంలో యింకా మంచినీటి కొరత వున్నదని, లారీల ద్వారా లూ గ్రామాలకు మంచినీటిని సరఫరా చేసే ఏర్పాట్లు జరిగాయని కలెక్టరు శ్రీ సి. రజన్ చెప్పారు. ఆలూరుతాలూకా గ్రామాలలో మంచినీటి కొరత తగ్గిందన్నారు. జోన్నవిత్తనం వేయడం, కలుపులు తీయడం జరుగుతున్నదని జిల్లాలో వ్యవసాయ కూలీలకు పనులు వుంటున్నాయని ఆలూరు, పత్తికొండ తాలూకాలల్లో జరుగుతున్న కరువు పనులు కూలీల నాకర్షించాయని ఆయన చెప్పారు.

కలరాపోకి 9 మంది మృతి

సెప్టెంబరులో జిల్లాలో మొత్తం 44 మందికి కలరా పోకగా 9 మంది మరణించారని కలెక్టరు చెప్పారు.



డేవిస్‌కప్: భారత్ గెలుపు

టోక్యో, అక్టోబరు 3: నేటిక్కడ తెరుగు సింగిల్స్ పాటిలో ఆర్. కృష్ణన్ (భారత్), కొజుకి టేమ (జపాన్) 6-2, 7-5, 6-0 గేములలో ఓడించడంతో డేవిస్‌కప్ తూర్పుమండలం పైనలును భారత్ గెలుచుకున్నట్లయింది.

ఇప్పటికి భారత్ జపాన్‌పై 3-1 గేములలో ఆధిక్యత వహించివుంది. ఇంకా ఒక్క సింగిల్స్ మ్యాచిమాత్రం జరుగవలసి వుంది.

గాంధిజీ 97 వ జయంతి సందర్భంలో న్యూఢిల్లీలోని రాజఘాట్‌వద్ద ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మహాత్ముని సమాధిపై పుష్పగుచ్ఛం సమర్పిస్తున్న దృశ్యం.

కొత్త రైల్వేమండలం అవతరణ: గుంటకల్ డివిజన్ పైపాటిల్ హామీ

హైద్రాబాదునుంచి ఢిల్లీకి సరాసరి బళ్లు నడిపే యోచన

హైదరాబాద్, అక్టోబర్ 3:

గాంధిమహాత్ముని జయంతి ఈ యేడు ఆంధ్రులకు మరొక విధంగా కూడా పర్వమై తరలింది. పదేండ్లుగా వారు కోరుతున్న ప్రత్యేక రైల్వేమండలం 'దక్షిణ మధ్యరైల్వే మండలం' పేరున నిన్న ఏర్పడింది.

రైల్వేల మంత్రి ఎస్. కె. పాటిల్ ముఖ్యమంత్రి కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతను జరిగిన సభలో ఈ మండలానికి ప్రారంభోత్సవం జరిపారు.

హైదరాబాద్ నుంచి ఢిల్లీకి సరాసరి రైలుబండిని నడిపే ఏర్పాటు త్వరలో జరగగలదని దక్షిణ రైల్వేలోని గుంతకల్లు డివిజన్‌ను ఈ మండలంలో చేర్చటం, వివిధ మండలాలలో పని చేస్తున్న తెలుగువారిని ఈ మండలానికి బదిలీచేయటం మొదలైనవి నెమ్మదిమీద చూస్తానని శ్రీ పాటిల్ ఈసభలో అన్నారు. ఈ అంశాలను శ్రీ బ్రహ్మానందరెడ్డి అంతకుముందు తమ ప్రసంగంలో ప్రస్తావించారు.



ఒంగోలునుంచి, నాగార్జున సాగర్ మీదుగా హైదరాబాదుకు రైల్వే మార్గం నిర్మాణంపై సర్వే జరిపించాలని కూడా ముఖ్యమంత్రి అభ్యర్థించారు.

ఈ కొత్త రైల్వే మండలం సేవించే ప్రాంతమంతా విశేష సంస్కృతి, సమాజ సంపదలు కలిగి, సమధిక అభివృద్ధికై తహతహలాడుతున్నదనీ, యువకులుండ్రైన మహాత్మాగాంధి సంస్మరణలో ఉత్తేజం కలిగించే రోజున ఏర్పడుతున్న ఈ మండలం ఆ అభివృద్ధి సాధనలలో తన పాత్రను సమర్థతతో నిర్వర్తించడానికి ఎదురు చూస్తున్నదనీ శ్రీ పాటిల్ అన్నారు. ఈ మండలాన్ని ఏర్పాటు చేయటంలో నిర్వహణ అవసరాలూ, సమర్థతే ప్రాతిపదికగా పరిగ్రహించ జరిపిన పని, ప్రతి రాష్ట్రానికి ఒక రైల్వే మండలం ఉండాలన్న భారం ఎంత మాత్రం లేదని శ్రీ పాటిల్ అన్నారు. మధ్య, దక్షిణ రైల్వే మండలాలలో కార్యభారం హెచ్చించి సాగిన ప్రణాళికలో సాధించే అభివృద్ధి కార్యాలు ఇంకా హెచ్చే అవకాశం వుంది. ఆ రీత్యా, కార్యనిర్వహణ సమర్థతతో కొనసాగించేందుకే ఈ రెండు మండలాలను మీదుగా పునర్వ్యవస్థీకరిస్తున్నారు. ఇది సహజంలో జరుగుతున్న పని. ఈ కొత్త మండలంలో ముఖ్యంగా సింగరేణి బొగ్గు గనుల ఉత్పత్తి పెరుగుదల, పొగనోట బళ్ళారి ప్రాంతాలు నుంచి ఎగుమతి అయ్యే ఇనుప ఖనిజం రవాణా హెచ్చరల, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో వ్యవసాయం పారిశ్రమిక రంగాలలో ఏర్పడబోయే వృద్ధి రీత్యా రైల్వేలకు సమృద్ధి పని తగ్గి లాభం కలుగు భావించబడుతున్నది. మన అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ పాటిల్ రైల్వేలు పనిచేస్తున్న తీరును ప్రశంసించి, సరిపద్దులు దండయాత్రలకు గురి అయినప్పుడూ, దేశంలో ఆహార కొరత ఏర్పడినప్పుడూ అన్ని స్థాయిలా రైల్వే సిబ్బంది కార్య నిర్వహణలో చూపిన నిష్ఠను కొనియాడారు.

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి శ్రీ పాటిల్‌ను ఆంధ్రప్రదేశ్‌కు అత్యమిత్రుడని అభివర్ణించారు. కొత్త మండలం కావాలన్న ఈ రాష్ట్రం కోరికను తిరిగినందుకు ధన్యవాదాలు అర్పించారు. దక్షిణ రైల్వేలో వుండిపోయిన గుంతకల్లు డివిజన్‌ను ఈ మండలంలో చేర్చాలని, ఈ విషయాన్ని రైల్వేల మంత్రి, రైల్వే బోర్డు రాగద్వేష రహితమైన దృష్టితో పరిశీలించాలనీ కోరారు.

ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధికి వచ్చే ప్రాంతమైనా మొదటి మూడు ప్రణాళికలలో కొత్త రైలు మార్గం ఒక్కటైనా ఈ ప్రాంతానికి లభించలేదు. ఒంగోలు నుంచి నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాదుకు ఒక కొత్త మార్గం వేసేందుకు పరిశీలన జరిపించ వలసిందిగా నేను కోరుతున్నాను. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద లభించ ధాన్యం ఉత్పత్తి హెచ్చటంలో ఇటు వైపున పెరిగే రవాణాకు ఇది ఉపకరిస్తుంది. ఈ మార్గాన్ని వేయటం తర్వాతి ప్రణాళికలో ఎత్తుకొన్నా, సర్వేను నాల్గవ ప్రణాళికలో జరిపించటం అత్యవసరం.

మొదట కొత్త రైల్వేమండలం జనరల్ మేనేజరు డి. ఎస్. మోహ్రా మంత్రులకు స్వాగతం చెప్పారు. రైల్వేబోర్డు చైర్మన్ కృపాల్‌సింగ్ రైల్వేల అభివృద్ధిక్రమాన్ని వివరించారు.

కర్నూలు, అక్టోబర్ 3: సెప్టెంబరు 24 వ తేదీతో అంతమయిన వారంలో ఆదోని, నంద్యాల, ఎమ్మిగనూరు మార్కెట్లలో పేరు చేసేందుకు మార్పులు అవసర మవుతూ వుంటాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ రీత్యా ఎన్నో మార్పులు జరిగాయి. తమగాయల ధరలు తగ్గాయి. మార్కెట్లకు వాటిలో ఆదోని అని శ్రీ పాటిల్ సరుకు రావడము కూడా తగ్గింది.

మద్రాసులో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

ఈ నెల 7 న ఏర్పాటు: వెంకటప్పయ్య

సంఘం సిఫార్సుల పరిశీలన నిమిత్తం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 3: దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం మద్రాసులో యీనెల 7 న జరుగుతుంది. దీనిని కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశం ప్రధానంగా శ్రీ బుద్రా వెంకటప్పయ్య అధ్యక్షులుగావున్న 'ఆహార ధాన్యాల విధాన నిర్ణయ సలహా సంఘం' చేసిన సిఫార్సులను పరిశీలిస్తుంది.

ఈ సంఘం ఏక రాష్ట్ర ఆహార మండలాలుండాలనీ, వివిధరాష్ట్రాలమధ్య ఆహారధాన్యాల సంపిణి బాధ్యతను ఆహారసంస్థ వహించాలనీ సూచించింది.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అవలంబించే వైఖరి ఎట్లా వుంటుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని అడుగగా, "స్వయంగానే వుంటుంది" అని జవాబుచెప్పారు.

ఆహార ధాన్యాల ధరల నిర్ణయం విషయం కూడా యీ సమావేశంలో చర్చకు వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మద్రాసు సమావేశానికి ముఖ్యమంత్రితోపాటు ఆహారమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి కూడా పోజరవుతారు.

నేడు ముఖ్యమంత్రి యీసందర్భంగా ఆహార మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, ఆర్థికమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరామన్, అదిలర ఉద్యోగులతో సమావేశములు జరిపారు.

లఘు పరిశ్రమల రంగానికి 100 ప్రత్యేక పరిశ్రమలు

అహ్మదాబాద్, అక్టోబరు 3: లఘు పరిశ్రమల రంగానికి సుమారు 100 పరిశ్రమలను ప్రత్యేకంగా కేటాయించటానికి కేంద్ర పరిశ్రమలశాఖ ఒక జాబితాను తయారు చేస్తున్నదని భారత పరిశ్రమలమంత్రి శ్రీ డి. సంజీవయ్య నెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌కు 'మామ' పాటిల్

ముఖ్యమంత్రి ఛలోక్తి

హైదరాబాద్, అక్టోబరు 3: కేంద్ర రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఆంధ్రప్రదేశ్‌కు 'మామగారు' అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న యిక్కడ అభివర్ణించారు.

శ్రీ పాటిల్ యిరువురు కుమార్తెలు కృష్ణా—గోదావరి నదులు—ఆంధ్రప్రదేశ్‌లో క్షేమంగా వున్నట్లు అయిన హామీయిచ్చారు. (ఈ రెండు నదులు మహారాష్ట్రనుండి ఆంధ్రప్రదేశ్‌కు ప్రవహిస్తూవున్నాయి.)

సూతన రైల్వేమండలం అవతరోత్సవ సభకు శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తూ, ప్రత్యేక రైల్వే మండలం కావాలన్న ఆంధ్ర ప్రజల అభ్యర్థనను మన్నించినందుకు శ్రీ పాటిల్‌కృతజ్ఞతలు తెలిపారు. అయితే గుంటకల్ డివిజన్‌ను కూడా కొత్త మండలంలో చేర్చాలని ఆయన సూచించారు.

ముఖ్యమంత్రి సూచనలు శ్రీపాటిల్ అల్లుడుకోరే కట్టుం వంటివన్వాఖ్యానించారు. "ఈరోజుల్లో కట్టుం కోరటం నిషేధించబడి వున్నదిగదా" అని శ్రీ పాటిల్ హాస్యధ్వనులమధ్య చలోక్తిగా అన్నారు.

భూటాన్ భూభాగంలోనికి చైనా సేనల అక్రమప్రవేశం

కలకత్తా, అక్టోబరు 3: భూటాన్‌లోని డోల్కార్ పద్మికభూములలోనికి చైనా సైనికులు, టిబెట్ పశువుల కాపరులు అనేకసార్లు అక్రమ ప్రవేశాలు జరపడంవల్ల భూటాన్ ప్రభుత్వం తీవ్ర ఆందోళనను తెలిబుచ్చింది.

భూటాన్ భూభాగం అతిక్రమించకుండా వుండాలని చైనా అధికారులకు భారత ప్రభుత్వం తెలియ చేయాలని కూడా భూటాన్ ప్రభుత్వం కోరింది.

ఈ సందర్భంగా యిక్కడివున్న భూటాన్ వాణిజ్య ప్రతినిధి ఒక ప్రకటనచేస్తూ ఇట్లా అన్నారు:

చుంబీలోయకు సమీపంలో భూటాన్ ప్రాంతమైన డోల్కార్ పద్మిక జయస్థలోనికి చైనా సైనికులు, టిబెట్ పశువుల కాపరులు అనేకసార్లు చొచ్చుకువచ్చిలట్లు యిటీవలికాలంలో భూటాన్ గస్తీదళాలు తెలియజేశాయి. ఈ వార్తలు భూటాన్ ప్రభుత్వానికి తీవ్ర ఆందోళన కలిగించింది.

ఈ ప్రాంతంఅంతా సంప్రదాయసిద్ధంగా భూటాన్ భూభాగం. దీనిని గురించి యింతకు ముందు ఎన్నడూ చైనా ప్రభుత్వం ఎటువంటి వివాదాన్ని లేవదీసి వుండలేదు. గత నెలలో వరుసగా చైనా సేనలు భూటాన్ భూభాగాన్ని పలుమార్లు అతిక్రమించాయి. ఈ చర్యలకు స్పష్టత చెప్పవలసిందిగా చైనా అధికారులను భారత ప్రభుత్వం కోరాలని భూటాన్ అర్థించింది."

టర్కీ రాజధాని ఇస్తాంబుల్‌కు పడమట నున్న కుచుక్‌లో రెండు బస్సులు ఢీకొన్నందువల్ల 20 మంది ప్రయాణికులు మృతిచెందటం, మరి 20 మంది తీవ్రంగా గాయపడటం జరిగింది.

ప్రభుత్వరంగం: వేతనాల వ్యవస్థ

సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 3: పబ్లిక్ రంగంలోని ప్రభుత్వ సంస్థలలోని వేతనాల వ్యవస్థ ప్రైవేటు రంగంలోని సంస్థలో నున్న వేతనాలవ్యవస్థకు భిన్నంగా వుండరాదని నేడు సుప్రీం కోర్టు తీర్పు యిచ్చింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు యీ తీర్పులో యిట్లా అన్నారు: ఒకే రకమైన కార్మికుల మధ్య వారిలో కొందరు ప్రభుత్వం నిర్వహించే సంస్థలో పని చేస్తున్నారనీ, మరికొందరు ప్రైవేట్ రంగం సంస్థల్లో పని చేస్తున్నారనే కారణంతో ప్రభుత్వం వివక్షణ చూపబూనుకుంటే, అది రాజ్యాంగంలోని ఆదేశసూత్రాలను ధిక్కరించినట్లేఅవుతుంది."

విశాఖలో 'జింక్' శుద్ధికర్మాగారం స్థాపనకు అవరోధం

ఖనిజం సరఫరా విషయంలో పోలండ్ పేచీ: చర్చలు విఫలం

న్యూఢిల్లీ, అక్టోబర్ 2:

విశాఖపట్నంలో ప్రభుత్వ రంగంలో తుత్తునాగం శుద్ధికర్మాగారాన్ని నెలకొల్పే విషయమై పోలండ్‌తో భారత ప్రభుత్వం జరుపుతున్న సంప్రతింపులు విఫలమయ్యాయని అభిజ్ఞవర్గాలవారు వెల్లడించారు.

శుద్ధికర్మాగారానికి కావలసిన తుత్తు లోహాన్ని సేకరించడానికి పోలండ్‌వారు నాగం ఖనిజాన్ని సరఫరా చేయటంలో పోలండు భృంగు సిద్ధపడుతున్నారు. కేంద్రప్రభుత్వం ఇందుకు కారణమని తెలిసింది. అయితే ఈ కొత్త ప్రతిపాదన భారత తుత్తునాగం ఖనిజాన్ని తాము దిగుమతిచేసుకుని మనకు దేశానికి ఏమాత్రం సమర్పించలేదు. ఎందువల్ల నంటే దీనిమూలంగా ఇక్కడి పారిశ్రామిక వినియోగానికి కావలసిన తుత్తునాగం ఉప ఉత్పత్తులు మనకు లభించవు.

పోలిష్ నిపుణుల బృందం ఒకటి ఇంతకు ముందు పరిశీలన జరిపి 3ర్ వేలటన్నుల తుత్తునాగం ఉత్పత్తికి ఈ దేశంలో అవకాశం కలదని నివేదించింది. దానిపై ఋణసహాయం సాంకేతిక సహాయం అందజేయడానికి పోలిష్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. అయితే ఇప్పుడు చర్చలు విఫలంకావడంతో పరిశ్రమ స్థాపనలో సూచకరించే మరొకదేశం కోసం భారత ప్రభుత్వం అన్వేషించవలసివుంది.

తుత్తునాగంలోహాన్ని దిగుమతి చేసుకోవడంకంటే, ముడి ఖనిజాన్ని దిగుమతిచేసుకొని శుద్ధిచేసుకోవడం చౌకఅని నిపుణులు అంటున్నారు. భారతదేశంలోని పరిశ్రమలకు 225000టన్నుల తుత్తునాగం కావలసివుంది. కొత్త కర్మాగారాలను స్థాపించినప్పటికీకూడా దేశంలో తుత్తునాగం ఉత్పత్తి 68 వేల టన్నులకు మించదు.

కేంద్ర నీటివనరుల శాఖ ఖర్చు తగ్గింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 3: కేంద్ర నీటి వనరులు, విద్యుచ్ఛక్తిశాఖ ఈ సంవత్సరం ఖర్చులో 40.76 లక్షల ఆదా చేయగలిగామని ఉత్తరువు చేసింది.

అక్టోబర్ 6 విడుదల!



ఔషధములు

నారసింహ లేహ్యము

మేహము, విక్కాక, విస్తుత్తువలను హరించి లక్షప్పిద్దని, బలమును కలిగించును. 20 తు. డబ్బి రు. 4—50 ; రోజాపువ్వు లేహ్యం— అతిశ్రమమును, మలబద్ధమును హరించి చక్కగా కాలిరోజాన మగును. 15 తు. రు. 1—75 పి.సి.ఎ. అండ్ కో, సికింద్రాబాద్, నెల్లూరుజిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు

(ప్రాజెక్ట్స్ వింగ్)

టెండరు నోటీసు

నెం. TN/CE/SLM-2/66

ఈ క్రింద తెలిపిన శ్రీశైలం ప్రాజెక్టు పనులకు డాక్యుమెంటులో పూర్తి వివరములతో సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకము దారునిచే కోరబడుచున్నవి.

1.a) Design and Fabrication of Shuttering For Construction of Colcretel Concrete Wall Under Water and Erection at Site Under Water.

And

b) Forming Colcrete/Concrete Coffer Dam Wall Under Water Across Deep Channel Portion of The River Krishna.

పై టెండర్లు అమ్మడం 21-11-66 తేదీ సా॥ 4 గంటలవరకు ఆఫీసు పనివేళలలో అందుకొనబడి, అదే రోజు సా॥ 4-30 గంటలకు అమ్మబడు పాడురుకాగోరు కాంట్రాక్టర్లు ఈ వారి ప్రతినిధులు దీనిని తెరువబడును.

నమూనాలు మరియు పూర్తి వివరములుగల స్పెసిఫికేషనులు, డ్రాయింగులు మరియు అయావాసొమ్ము వివరములుగల టెండరు ఫారములు కావలసినవారు 10-10-66 నుండి పనిదినములలోనే నా చీఫ్ ఇంజినీర్, శ్రీశైలం వారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారముల పెట్టు విలువ రిటర్నుతోనివి రు. 15-45 (రూపాయలు పదిహేను పైసలు నలభై ఐదుమాత్రం). టెండరు డాక్యుమెంట్లకై చెల్లించిన సొమ్ము తిరిగి ఇవ్వరాదు. దానిని బ్యాంకు డ్రాఫ్టుద్వారా "పే ఇండ్ అకౌంట్స్ ఆఫీసర్", శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీశైలం ప్రాజెక్టు టౌన్‌షిప్, వద్ద చెల్లించుచుట్టతీసి, దరఖాస్తుతో సదరు బ్యాంకు డ్రాఫ్టును జతచేసి పంపవలెను.

టెండరు డాక్యుమెంట్లు లభించు ప్రదేశము, ఫారమ్స్ అండ్ స్టేషనరీ ఆఫీసర్, శ్రీశైలం ప్రాజెక్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ఎం. ఏ. రహమాన్, చీఫ్ ఇంజినీరు.

ఎటెండు కావలెను

వివిధ అలంకరణ సామగ్రులు, హాలారు భాగములు, తాళములు, ఎలక్ట్రికల్ సామగ్రులు ఎగ్జిబిషన్ స్టాల్స్ లేక షాప్ పెట్టేందుకు రు. 350 నరియు టి.వి. లో లేక కలుపుకొని పద్ధతిపై అర్హులు పాయలకు ఎటెండర్లు కావలెను. ఇంత నిబంధనలకు, రాంపిల్స్‌కు వ్రాయండి Box 1865(P)Delhi-6

గుంతకల్లు మునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటీయొక్క వాటర్ వర్క్స్ డిపార్టుమెంటులో రు. 80-2-90-3-120 జీతము స్కేలు నరియు నామూలు ఆలవెన్సులతో, గ్రేడ్ II ఎలక్ట్రిషియన్-కమ్-డ్రైవరు ఉద్యోగమునందు పనిచేయుటకు లాయిక్ తెలిసిన అర్హతలు గలవారినుండి దరఖాస్తులు కోరడమైనది.

అర్హతలు: (ఎ) IV వ ఫారమునకు సమానమైన అర్హత. (బి) వంపులు మరియు వంపింగు మెషినరీ పనులలో ఒక సంవత్సరపు అనుభవము మరియు ఎలక్ట్రికల్ వంపింగు యంత్రపరికరముల మరమత్తులు మరియు విలక్షణపనులు చేయు కెపాసిటీగల కంపెనీ లేక ఎలక్ట్రికల్ సంస్థలో ఎలక్ట్రిషియన్ లేక దానికి సమానమైన నర్వీసులో మూడు యేండ్ల అనుభవము వుండవలెను.

తగిన అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు మునిసిపల్ ఆఫీసునకు 15-10-66 తేదీన లేక అంతకుముందుగా చేరునట్లు పంపగోరడమైనది.

ఎం. ఎస్. వరప్రసాదరావు,
మునిసిపల్ శ్రీకటరీ & స్పెషల్ ఆఫీసరు
28-9-66 || గుంతకల్లు.

పేలము అమ్మకములు

ఇండియా ప్రెసిడెంటు తరఫున, కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, దక్షిణరైల్వే, మద్రాస్‌వారి ఉత్తరువుల మేరకు, తుక్కు ఉక్కు రైలు కమ్మీలు, స్క్రీవర్లు, తువ్వెటెట్టు తుక్కు, స్ప్రింగులు, మెట్టింగ్‌తుక్కు, బారెల్సు, డ్రమ్ములు, వనికిరాని కాగితములు, కలప, ఎలక్ట్రికల్ తుక్కు, పైపులైటర్లు, లోహ బాయిలర్లు, తువ్వెటెట్టని మరియు మెషినరీ తుక్కు, వీనిని జనరల్ స్టోర్సు డిపో, దక్షిణరైల్వే, పెరంబూరునందు 10-10-66 తేది ఉదయం 10 గంటలకున్నూ; తుక్కు ఉక్కు స్క్రీవర్లు (బి. జి. & ఎం. జి.) మరియు తుక్కు రైలు కమ్ములు—వీనిని రీ-రైలింగ్ డిపో, తాడేపల్లి, విజయవాడ జంక్షన్ సమీపమునందు 19—10—66 తేదీన ఉదయం 10 గంటలకును; పరిశ్రమల తాలూకు తుక్కు మరియు కరిగిపోయిన అక్సిడైజ్డ్ ఫెరస్ బోర్డింగులు & టర్నింగులు వగైరాలు ఇంజనీరింగ్ వర్క్ షాప్స్, అరక్కోణంనందు 27—10—66 తేదీనకు॥ 10—30 గంటలకున్ను వంద్రమణి & కంపెనీ, ఆక్షనర్లు, మద్రాసు-1. వారిచేత వ్రాయించబడును. వివరములకు ఆక్షనర్లకు వ్రాయండి.

కాకినాడ మునిసిపాలిటీ, టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు మునిసిపల్ శ్రీకటరీ & స్పెషల్ ఆఫీసర్ కాకినాడ వారిచే గాని లేక వారి ప్రతినిధిచే గాని తేది 10—10—66 తేదీన సా॥ 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు అందుకొనబడి, పదరు టెండర్లు అదేదినము సా॥ 4—30 గంటలకు తెరువబడును టెండరు డాక్యుమెంట్లు కావలసినవారు ఆ పనులకెదురుగా గుర్తించబడిన సొమ్ము చెల్లించి, మునిసిపల్ ఇంజనీర్ వారి నుండి తేది 7-10-66 సా॥ 4 గంటలవరకు లేక అంతకుముందుగానే వారిని పొందవచ్చును. మరియు టెండరు డిపాజిట్టు కాకినాడ మునిసిపల్ ట్రెజరీలో 7—10—66 తేదీన సా॥ 4 గంటలవరకు లేక అంతకుముందుగానే చెల్లించవలెను.

వరుస నెం.	పని వివరము	ఎస్టిమేటు సొమ్ము రు.	డిపాజిట్ మొత్తము రు.	టెండరు డాక్యుమెంటు వెల రు. పై.
1.	వాల్కర్‌పేట్ కాలిక్ తూర్పుగా నున్న టి. ఎస్. నెం. 18లో క్రాన్కీట్రర్పు పనులు.	15000/-	750/-	5—09
2.	కాకినాడ మునిసిపల్ పాఠశాలలకు వర్షపునీరు నిల్వలు చేయుట.	6400/-	320/-	3—06

కాకినాడ 29-9-66 | మీర్జా అన్వర్ బేగ్, శ్రీకటరీ.

దక్షిణ రైల్వే

విజయవాడ డివిజన్ — మెకానికల్ బ్రాంచి

టెండరు నోటీసు

తూడేల్లి స్టేషనుయందలి లోకోయార్డులో 1-1-67 నుండి 31-12-67 తేదీ వరకు గల 12 నెలల కాలములో బూడిద పోగుపెట్టుటకు మరియు మసిబొగ్గు తీరు పనులకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2) టెండర్లను సీలువేసిన కవర్లలో, నిర్ణీత ఫారములలో మాత్రమే దాఖలుచేయవలెను. పదరు టెండరు ఫారముల ఖరీదు క్రింద అయదు రూపాయలు (ఈ సొమ్ము యే స్థితిలో గాని తిరుగు జమరాదు) మాత్రము డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడవారికి చెల్లించి, పొందిన రశీదును డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), దక్షిణ రైల్వే, విజయవాడ వారికి దాఖలుపర్చి యీ ఫారములను పొందవలెను.

3) నర్దాపలిన లొగ్గునుసి సరాసరి పరిమాణము, టెండరు విలువ మరియు టెండరు చెల్లించవలసిన ధరావతు సొమ్ము ఈక్రింద తెలపబడియున్నది. ధరావత్తు సొమ్మును డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడ వారికి తేది 31—10—66 మధ్యాహ్నము 3 గంటలలోగా అందునట్లు చెల్లించవలెను.

పెద్దు పేరు	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము	సుమారుగా నర్దవలసిన బూడిద పరిమాణము క్యూబిక్ మీటర్లలో	టెండరు సుమారు ఖరీదు
తాడేపల్లి	రు. 230/—	4,600	రు. 4530/—

4) డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), దక్షిణ రైల్వే, విజయవాడ వారికి టెండర్లను 1—11—1966 తేదీ మ॥ 12—00 గంటలలోగా దాఖలు చేయవలెను.

5) టెండరు ఫారములను పోస్టుద్వారా పంపుటకై పంపబడు మనియార్డర్లను తేది 25—10—1966 మ॥ 3 గంటల తరువాత డివిజనల్ పే మాస్టర్‌వారు అందుకొనరు. గాని వ్యక్తిగా ఫారములు కొనవలసినవారు టెండరుఫారము ఖరీదును 29—10—1966 మధ్యాహ్నం 3 గంటల వరకు డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడ వారికి చెల్లించి, పొందవచ్చును.

6) టెండర్లతో ప్రస్తుతపు కాంట్రాక్టర్ క్షీయరెన్సు సర్టిఫికెటు జతపరిచి పంపవలెను. అట్లు చేయని టెండర్లు గమనింపబడవు

7) టెండర్లు 1—11—1966 తేదీ సా॥ 3—00 గంటలకు అక్కడిలో బిజెర్లయిందు టెండర్లు లేక వారి అధికారమునకు ప్రతినిధుల యెదుట డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), దక్షిణ రైల్వే, విజయవాడ వారి ఆధ్వర్యమునందు తెరువబడును. టెండర్లలో సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, విజయవాడవారు యే టెండరును గాని లేక అన్ని టెండర్లను గాని, ఎట్టి కారణములు తెలుపకయే నిరాకరించుటకు అధికారం వారికి యున్నది.

విజయవాడ 28-9-1966. | డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్) విజయవాడ.

క్రీడారంగం:

దక్షిణ క్రికెట్ జట్టు ఎన్నిక

జయసింహ నాయకత్వం.

హైదరాబాద్, అక్టోబర్ 3: మండల క్రికెట్ ఛాంపియనైన పి.ఎస్ హోటల్‌లో హల్లా నేందుకు ఎమ్. ఎల్. జయసింహ నాయకత్వాన దక్షిణమండల క్రికెట్ జట్టు ఎన్నికైంది.

దక్షిణ మండలం జట్టు వివరమిది:

ఎమ్. ఎల్. జయసింహ, సయ్యద్ నవాజ్, అబ్బాస్, అలీజిగ్, వి. సుబ్రహ్మణ్యం, ప్రసన్న, చంద్రశేఖర్, బి. కె. కుందరన్, పి. కె. చెల్లయప్ప, ఏ. బి. మిల్కాసింగ్, ఎస్. వెంకటరాఘవన్, వి. వి. కుమార్, కె. ఆర్. రాజగోపాల్, ఎస్. వి. ఎస్. మణి, గోవిందరాజ.

ఉత్తర, తూర్పు మండలాల సెమీఫైనల్ పోటీలు జబ్బుకు, దక్షిణమండలం టోర్నమెంటు పోటీ అక్టోబర్ 29, 30, 31 తేదీలలో జరుగుతుంది.

ఉత్తరమండలంలో అయితే ఢిల్లీలోను, తూర్పు మండలంలో అయితే మద్రాసులోను పోటీ జరుగగలదు.

ఆంధ్ర పై మైసూర్‌కు ఇన్నింగ్స్ విజయం

రెండురోజులకే క్రికెట్ పోటీ పూర్తి

బెంగుళూరు, అక్టోబర్ 2: రంజీ ట్రాఫీ జాతీయ క్రికెట్ దక్షిణమండలం పోటీలో మైసూర్ ఆంధ్రను ఇన్నింగ్స్ 77 పరుగుల తేడాతో వోడించింది. మూడు రోజులు జరుగవలసిన మ్యాచి రెండురోజులలోనే పూర్తి అయింది. ఈ విజయంద్వారా మైసూరుకు తొమ్మిదిపాయింట్లు లభించాయి.

స్కోరు సంగ్రహ స్వరూపమిది: ఆంధ్ర: మొదటి ఇన్నింగ్స్— 68.

మైసూర్: మొదటి ఇన్నింగ్స్— తొమ్మిది వికెట్లకు 304.

(కె. బి. సుదేష్—92, దయానంద్ 2 మిత్—73, చంద్రశేఖరరావు 47 పరుగులకు మూడు వికెట్లు, పి. లక్ష్మణ్ 78 పరుగులకు నాలుగు వికెట్లు పడ్డవి.)

ఆంధ్ర: రెండవ ఇన్నింగ్స్— 155.

(సత్యదేవ్ 61, కృష్ణమూర్తి 31, ఎమ్. త్యాగు 25, ఆర్. పి. గుప్త—12, ప్రసన్న 73 పరుగులకు నాలుగు వికెట్లు చంద్రశేఖర్ 26 పరుగులకు ఆరు వికెట్లు.

మద్రాసుపై హైద్రాబాద్ ఆధిక్యత

హైదరాబాద్, అక్టోబర్ 2: హైదరాబాద్—మద్రాసు రంజీట్రాఫీ క్రికెట్‌పోటీ రెండవరోజు ఆట ముగిసేసరికి స్కోరు ఇలా వుంది:

మద్రాసు: మొదటి ఇన్నింగ్స్—134.

హైదరాబాద్: మొదటి ఇన్నింగ్స్ 184.

(అబ్బాస్‌అలీబేగ్ 64, పటౌడీనవాబ్32, జయసింహా—3, పి. వి. కుమార్ 59 పరుగులకు ఆరు వికెట్లు.)

మద్రాసు: రెండవ ఇన్నింగ్స్—నాలుగు వికెట్లకు 124.

(రాజగోపాల్—అవుట్ కాలేదు—64 ఎస్. వి. ఎస్. ఎజి 39, గోవిందరాజ 33 పరుగులకు మూడు వికెట్లు.)

హాకీ టెస్ట్: భారత్ అంతిమ విజయం

టోకియో, అక్టోబర్ 2: విన్న టోక్యోలో (చివర) జరుగు హాకీ టెస్ట్‌పోటీలో భారత్ జపాన్‌పై 2—0 గోలులతో వోడించింది. మొత్తం ఐదు టెస్ట్ పోటీలలో భారత్ మూడింటిని, జపాన్ రెండింటిని గెలుచుకొన్నాయి. అంచేత అంతిమ విజయం భారతికు దక్కింది.

జపాన్‌లో భారతి హాకీ జట్టు మూడు నెలల పర్యటన సమాప్తమైంది.

డేవిస్‌కప్ పోటీలు: వర్షంవల్ల వాయిదా

టోకియో, అక్టోబర్ 2: భారత్—జపాన్ డేవిస్‌కప్ తూర్పు మండలం తొలిగు సింగిల్స్ మ్యాచీలు నేడు వర్షంవల్ల సాగలేదు. ఇప్పటికి భారత్ 2—1 మ్యాచీలతో అధిక్యత వహించివుంది.

ఆంధ్ర ఫుట్‌బాల్ జట్టు ఓటమి

నిజామ్ విద్యాలయ పోటీలు: బెంగుళూరు గెలుపు

ధార్వార్, అక్టోబర్ 2: ఇప్పటి ఇంటర్ యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో అంతర్విశ్వ విద్యాలయ దక్షిణ మండలం ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో బెంగుళూరు ఆంధ్రను 2—1 గోలులతో వోడించింది. విరామ సమయానికి రెండు జట్లు చెరి ఒక గోలు చేశాయి. లెఫ్ట్ అవుట్‌గా ఆడిన ఆంధ్ర కెప్టెన్, బెంగుళూరు గోలకీపర్ విజయల మైదాన ప్రవేశం చూపారు.

డబుల్స్‌లో భారత్ గెలుపు

టోకియో, అక్టోబర్ 1: డేవిస్‌కప్ టెన్నిస్ యూరోపు మండలం ఫైనల్స్ పోటీలో కృష్ణన్ రమానాథన్‌లతో, పటౌడీ, ఖురేషీలను 6—2, 6—3, 6—3 గేములలో వోడించి సులువుగా భారత్ 2—1 మ్యాచీల ఆధిక్యతలోవుంది.

ఆల్ ఓటమి

టోకియో, అక్టోబర్ 2: డేవిస్‌కప్ టెన్నిస్ యూరోపు మండలం ఫైనల్స్ పోటీలో పటౌడీ (జపాన్), గ్రాస్ జలోవాలను 6—3, 4—6, 6—4, 3—6, 9—7 గేములలో వోడించారు.

134 పరుగులకు మద్రాస్ ఆల్‌ఔట్

హైదరాబాద్, అక్టోబర్ 1: హైదరాబాద్‌లో ప్రారంభమైన జాతీయ క్రికెట్ పోటీలో మద్రాసు నేడు "ఎ" టీము 20 ఎనిమిదిమందుకు మొదటి ఇన్నింగ్స్‌లో 134 పరుగులకు "ఆల్ అవుట్" అయింది.

భారత పుత్రరత్నం కొండావెంకటప్పయ్య

ముఖ్యమంత్రి జోహార్లు: రాజధానిలో శతజయంతి



హైదరాబాద్, అక్టోబర్ 2: "జీవభక్త" కొండా వెంకటప్పయ్యగారంతులు శతజయంత్యుత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ప్రారంభోత్సవం జరిపారు.

స్వాతంత్ర్యోద్యమ వీరులు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమ ప్రారంభకులలో ఒకరు అయిన వెంకటప్పయ్య (1866—1949) ఈ జయంత్యుత్సవాలను రాష్ట్రమంతటా జరుపుకున్నారు. శాసనమండలి అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంఘం ఆధ్వర్యాన ఈ ఉత్సవాలు జరుగుతాయి.

నేటి సాయంత్రం రవీంద్ర భారతిలో జరిగిన ఉత్సవసభకు శాసనసభ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

భారతమాత పుత్రులలో ఒకరైన కొండా వెంకటప్పయ్య అమరజీవి అని శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగంలో స్తుతించారు. యువతరంవారు ఇటువంటి మహా పురుషుల జీవిత చరిత్రలు పఠించి ఉత్తేజితులు కావాలన్నారు.

"దేశం భాగ్యోన్నతికి స్వాతంత్ర్యం అవసరం కాబట్టి ఇటువంటి మహా పురుషులు దేశ స్వాతంత్ర్యంకోసం పాటుపడ్డారు. ఈ కాలం వారు జాతియ పునర్నిర్మాణానికి పాటుపడాలి. అది వారి నిత్యకృత్య ధర్మం" అని బ్రహ్మానంద రెడ్డి పేర్కొంటారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంకోసం మహా త్యాగాలుచేసిన వారి ప్రబోధాలను అనుసరించవలసిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ మహాయోధుల జీవిత చరిత్రల సంపుటిని ప్రచురించవలసిన "ఆగత్యాన్ని వివరించారు. ఈ కాంచనాలికి, భావితరాలవారికి ఇవి మిక్కిలి ఉపయోగకరమవుతాయన్నారు.

"దేశభక్త" కావ్య విగ్రహాన్ని గుంటూరులో త్వరలో ప్రతిష్ఠించనున్నట్లు శ్రీ జి. బ్రహ్మయ్య ప్రకటించారు.

రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, ఇంకా అనేకమంది పెద్దలు సందేశాలు పంపారు.

ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి విశ్వనాథం "దేశభక్త" జీవితచరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరించారు.

హైదరాబాదు

హైదరాబాదు అక్టోబర్ 3:

1. తెల్లజొన్నలు.
2. దస్తీజొన్నలు.
3. నవజొన్నలు.

4. పసుపు	120/124
5. కందులు	80/87
6. ఎర్రకందులు. (చిన్నవి)	75/80
7. పెసలు	100/106
8. మినుములు:	113/117
9. లంకెలు	
10. ఆముదాలు:	155/162
11. ఉలవలు	85/90
12. వేరుశనగ	65/85
13. మిర్చి	480/700
14. చింతపండు	115/175
15. ఉలిగడ్డ	40/54
16. గోధుమలు	135/150
17. ఎర్రగోధుమలు.	100/105
18. మక్కజొన్నలు	125/130
19. కుసుమలు.	118/123
20. నువ్వులు	200/245
21. లాతిపల. 3 చిన్నది	135/174
22. ఇథారిపప్పు. పెద్దది	250/255
23. ఆముదాలు.	125/130
24. పత్తిగింజలు	74/84
25. మంచిపూనె	42/42.50
26. పెదకందిపప్పు	116/118
27. చిన్నకందిపప్పు:	105/112
28. మిరపపప్పు.	150/154
29. పెసరపప్పు	134/135
30. ఆవనపప్పు:	
31. పిరిఅవపప్పు	115/123
33. ధనియాలు.	160/250
34. జీలకర్ర	78/100

పెండి మార్కెట్

హైదరాబాదు అక్టోబరు 3: ఇబ్రాహీం రాఘవులుగారి చంద్రయ్య పెండి బంగారం వర్తకులు సిటియాబరబజార్ హైదరాబాదు ఫోన్ నంబర్ 43080.

1. పెండి 1 కిలోగ్రాము	352.00
2. పెండి 10 గ్రాములు	3.60

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబరు 3:

పెండి రేటు	రు. 360.00

కలకత్తా మార్కెట్

కలకత్తా, అక్టోబరు 3:

పెండి రేటు	రు. 355.00

మద్రాస్ మార్కెట్

మద్రాసు, అక్టోబర్ 3:

పెండి ధరలు

పెండి కిలోగ్రాం	రు. 368.00
పెండి చిల్లరధర 10 గ్రాములు రు.	3.70

బంగారం ధరలు

(14 క్యారెట్ల బంగారం)

10 గ్రాముల	రు. 84.00
1 గ్రా. చిల్లరగా	9.00

వేరుశెనగ నూనె

మద్రాస్ గిడంగివద్ద చిల్లరగా

100 కిలోగ్రాములు. రెడి	రు. 390.00

వేరుశెనగ కాయలు

కోరమాండల్ 80 కిలోగ్రాం వారివల్	రు. 148.00

ఆముదం

100 కిలో గ్రాం తిరుచునాపల్లి	రు. 355.00

కొబ్బరినూనె

ఫిలిప్ యం. యన్. మాల్ టిన్ 13 16.06 కి.గ్రాం	80.00
ఆలోప్ ,	రు. 78.00
రాజా ,	రు. 78.00

కాళహస్తి పట్టణాభివృద్ధి: యాత్రికులకు పన్నులు

పురపాలక సంఘం శ్రద్ధాసక్తులు: పరిపాలన నివేదికలో ప్రశంస

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, అక్టోబర్ 3: కాళహస్తి పట్టణాభివృద్ధి పట్ల, పట్టణ ప్రజలకే కాకుండా రోజూచేసే వేలాది యాత్రికులకు వసతులు కల్పించడం పట్ల పురపాలకసంఘం కనబరుస్తున్న శ్రద్ధాసక్తులు 1965—66 పరిపాలనా నివేదికలో ప్రశంసించబడినవి.

ఈ నివేదికలో, గత సంవత్సరం జరిగిన పట్టణ సర్వతోముఖాభివృద్ధి వివరించబడినది. ఆదాయం తక్కువైన అన్నరంగాలలో కనబడనిది అభివృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు కౌన్సిలర్లు జక్కరిపేట, శ్రీ పి. ఆర్. మాధవరావు దక్షత అపారమైనదనీ, కొనియాడ తగినదిగా పేర్కొనబడినది.

రోజుకు 2,2 చేయుచున్నవి యాత్రికులకు సౌకర్యములు, త్రాగునీటి సరఫరా, ముఖ్యమైన పరుపుల సౌకర్యాలు అభివృద్ధి చేయుచున్నప్పుడు అంటురోగాలకు గురిలవుతున్న యీ పట్టణం యాత్రికులకే గాక పట్టణ ప్రజల ఆరోగ్యమునకు కూడా అంతరాయం గానున్న విషయం ప్రభుత్వ ఆరోగ్యశాఖ గుర్తించి పట్టణములో కొళాయిలు, మంచినీరు కాల్వల తోడ్పాటుకు సర్వే చేయించినది, మంచినీరు పథకం రు 25.90 లక్షలు మురుగు పారుదల పథకం రు 11.60 లక్షలకు తయారు చేయబడ్డవైనది. ఈపని కాలు ప్రభుత్వ ఆమోద, సహాయములకై వేచియున్నవి. త్వరలో అంగీకరింపబడి అమలు కాబడుతుందని ఆశింప బడుతున్నది.

పట్టణంలో ఉచితంగా యాత్రికులకు వసతి నెనసు సత్రములు 9 వున్నవి. తిరుపతి దేవస్థానం వారు 16గదులతో ఒక సత్రం నిర్మించారు. కాళహస్తి దేవాలయం వారు ఒక సత్రం నిర్మించారు. మైసూర్ ప్రభుత్వం ఒకపెద్ద సత్రమును త్వరలోనే నిర్మింప నున్నది.

మునిసిపిలిటీ 8 ప్రథమిక పాఠశాలలు 12 నాన్ టేనుకు, ఇందులో 5 నిర్బంధవిద్య పాఠశాలలు, మొత్తం 20 పాఠశాలలు నిర్వహిస్తున్నది. 3997 పిల్లలు చదువుతున్నారు.

పాఠశాల తరగతుల ప్రారంభోత్సవము

చిన్నపంగళి, అక్టోబరు 1:

కర్నూలుజిల్లా, చిన్నపంగళి (గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలతరగతులప్రారంభోత్సవం యిటీవల శ్రీ బి. బాలనాగిరెడ్డి అధ్యక్షతన జరిగినది. శ్రీ బి. పెద్దనాగిరెడ్డి పతాకావిష్కరణ గావించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. నాగేశ్వరరావు, తెలుగు పండితుడు శ్రీ బాల పుల్లారెడ్డి ఉపన్యసించారు. శ్రీ పి. పంతులరెడ్డి వందనసమర్పణ చేశారు.

దేశవ్యాప్తంగా గాంధీజీ 97వ జయంత్యుత్సవాలు

రాజ్‌ఘాట్ వద్ద 216 గంటల అఖండసూత్రయజ్ఞం: రాష్ట్రపతి ప్రభృతులతో ప్రార్థన సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 3:

భారతజాతి, మహాత్మాగాంధీ 97 వ జయంతి ఉత్సవాలను నిన్న ప్రార్థన సమావేశాలతోను సూత్రయజ్ఞాలతోను, మతచర్చలతోను జరిపి, మహాత్ముని ప్రవచనాలను మననం చేసుకున్నది.

రాజఘాట్‌వద్ద నిన్న ఒక గంటసేపు జరిగిన ప్రార్థన సమావేశంలో రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, యింకా పలువురు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. నాయకులు ప్రజల సరసన కూర్చొని భజనలు చేశారు. రఘుపతి రాఘవ రాజారామ్ చేశారు.

రాష్ట్రపతి, ప్రధానమంత్రి, శ్రీమతి లలితా శాస్త్రి గాంధిజీ సమాధిమీద పుష్పగుచ్ఛాలు ఉంచారు.

వైస్ ఛాన్సలరు ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిసందర్భ గాంధిజయంతి నాడే అయింది. పండితజవాహర్ లాల్ నెహ్రూ గాంధిజీ సమాధిమట్టా ప్రదక్షిణలుచేసి, సమాధిమీద పూలుంచి ప్రార్థన సమావేశం అఖరువరకు కూర్చున్నారు. తరువాత విజయ ఘాట్ దర్శించి, లాల్‌బహదూర్‌శాస్త్రి సమాధిమీద గూడా పూలుపెట్టారు.

గాంధిజీ జయంతి ఉత్సవాల సందర్భంగా నిన్న ఉదయం రాజఘాట్‌వద్ద 216 గంటల అఖండసూత్ర యజ్ఞం ప్రారంభమైంది. ఈ సూత్రయజ్ఞం అక్టోబర్ 11న ఉదయం 8 గంటలకు సమాప్తం అవుతుంది.

ప్రార్థన సమావేశం పూర్తికాగానే ఒక గంటసేపు సమష్టి సూత్రయజ్ఞం జరిగింది.

విజయఘాట్‌లోని లాల్‌బహదూర్ శాస్త్రి సమాధివద్ద 24 గంటల గీతాపారాయణము, యితర భజన కార్యక్రమము ప్రారంభమైనాయి. శ్రీ శాస్త్రి జీవితాన్ని కార్య కలాపాలను సూచించే ఛాయాచిత్ర ప్రదర్శనం ఒకటి అక్కడ ఏర్పాటైంది.

ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి పద్మశ్రీ మిర్ సుబ్బాక్ అహ్మద్ లాల్‌బహదూర్ సమాధివద్ద 'శాస్త్రిజ్యోతి' వెలిగించారు. 'శాస్త్రినగర్' వాసులు యీ జ్యోతిని పూజిస్తూ తీసుకువచ్చారు. ఈ ఉత్సవానికి హిందీకవి శ్రీ శివమంగళసింగ్ 'సుమన్' అధ్యక్షత వహించారు.

సేవాగ్రామ్‌వద గాంధీజీ ప్రవచనాలపై గోష్ఠి

గాంధిజీ నివాసస్థలమైన సేవాగ్రామ్‌వద్ద ఆయన శిష్యులు సమారు ఒక వందమంది సమావేశమై ఆయన ప్రవచనాలపై ప్రత్యేక చర్చా శిబిరం ప్రారంభించారు.

ఈ శిబిరానికి రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక సందేశం పంపుతూ, గాంధిజీ సర్వ కాలాలకు సర్వ మతాలకు తగిన ఆదర్శం, పరమత సహనము, సహజీవనాల సందేశాన్ని యిచ్చిఉన్నారని తెలియజేశారు.

జాతిపిత బోధనలను యింటింటికీ గొప్పపరిచినదిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, మహాత్ముని ఆదర్శచరులను విజ్ఞప్తి చేశారు. స్వదేశీ పద్ధతులన్ని దేశం అంతటా ప్రచారం చేయవలసినదిగా ఆమె కోరారు.

గాంధి జయంతి సందర్భంలో నిన్న ఖాదీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభింపబడ్డాయి.

మానవజాతి సౌభాగ్యం

రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 3: యుద్ధాన్ని బహిష్కరించి, మానవజాతికి శాంతి సౌభాగ్యాలు చేకూర్చేందుకు పిలుగా మహాత్మా గాంధి ప్రవచించిన సత్యము, అహింసను అనుసరించవలసినదిగా రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రపంచ మానవాళి ముఖ్యంగా భారతీయులను విజ్ఞప్తి చేశారు.

గాంధిజీ జీవితం, మానవజాతి మనుగడ గానుగు, భవిష్యత్ జీవితానికి ఒక ఉత్తేజకర స్ఫూర్తి లక్ష్యంగాను పిలిచి అన్నారాయన. ఏ జాతి ఏ జాతి విద్వాంసరంగాను రూపొందిందని జాతి పిత 97 వ జయంతి సందర్భంలో నూతన భావాలపై పుట్టుతున్న యూరోజల్లో గాంధిజీ గొప్ప విప్లవకారుడన్న విషయాన్ని జ్ఞప్తికం ఉంచుకోవటం సంచిదని రాష్ట్రపతి అన్నారు.

భారతదేశంలో యువతరం వారిలో యిప్పుడు ప్రబలంగాఉన్న అశాంతి లక్ష్య మితత్వాలను మనస్సులో పెట్టుకొని నేడు శాసనసభలలో కనిపిస్తున్నవ్యాయాల్లో, వీధుల్లో చెలరేగుతున

రైతుకు ప్రోత్సాహకరంగా వుండేట్లుగా నాల్గవ ప్రణాళికారచన

ప్రణాళికాసంఘంసభ్యుడు డాక్టర్ రావు వివరణ: విద్యారంగంలో విస్తరణకన్న సంఘటనకు ప్రాధాన్యం

మద్రాసు, అక్టోబరు 1: భారత ప్రభుత్వము, ప్రణాళికాసంఘంవారు వాల్గవ ప్రణాళికాకాలంలో రైతులను అధికోత్పత్తికి ప్రోత్సహించే ధరల విధానమును అనుసరించాలని నిశ్చయించినట్లు ప్రణాళికాసంఘం సభ్యుడు డాక్టరు వి. కె. ఆర్. వి. రావు చెప్పారు.

ఇవాళ ఉదయం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ గత ప్రణాళికలలోని లోపాలను గుర్తించి వాని నివారణకు నాల్గవ ప్రణాళిక అంతగానికి ఆహార ధాన్యాల దిగుమతి అవసరం ఉండబోదని నిశ్చయించినట్లు కూడా ఆయన తెలియజేశారు.

మొత్తము ప్రణాళిక పూర్తి మాట్లాడుతూ ప్రణాళికకు సైజ ప్రధానముగానీ, అందర్ విషయం కార్యక్రమాలు ముఖ్యమను డాక్టర్ రావు అన్నారు.

డాక్టరురావు ఇంకా ఇలా చెప్పారు: "ప్రణాళిక పెద్దదైనా, చిన్నదైనా గతానుభవాన్నుంచి గుణపాఠం నేర్చుకోవలసిన అవసరం వుంటుంది. నాల్గవ ప్రణాళికను రూపొందించినప్పుడు మూడవ ప్రణాళికలోని, అంతకు పూర్వ ప్రణాళికలలోని లక్ష్యాలు నెరవేరక పోవటానికు కారణాలను గుర్తించి వాటిని పరిష్కరించటకు వీలైనట్లు జరిగింది.

ప్రణాళికలో వ్యవసాయం ప్రధానాంశముగా వుంటున్నది. మూడవ ప్రణాళిక కాలంలో వ్యవసాయోత్పత్తి పెరిగినమాట వాస్తవమే. 1950—51 లో 55 మిలియన్ టన్నులు వున్నది. 1964—65 లో 89 మిలియన్ టన్నులు అయింది. 1965—66 లో 72 మిలియన్ టన్నులు వుంటుంది. భారతీయ వ్యవసాయంలో ఏడాదు దిగుబడులు పాలఉన్నాయి. దిగుమతులుదూస్తే దనిష్టంగా మొదటి ప్రణాళికలో 56 మిలియన్ టన్నులు, రెండవ ప్రణాళికలో 65 మూడవ ప్రణాళికలో 73 మిలియన్ టన్నులుగాను, గరిష్ట దిగుబడులు మొదటి ప్రణాళికలో 65, రెండవ ప్రణాళికలో 80, మూడవ ప్రణాళికలో 89 మిలియన్ టన్నులుగాను వున్నాయి.

భారతదేశంలో ఆహార సమస్య కేవలం ఉత్పత్తి సమస్యగాదు. పంపిణీ సమస్యకూడా ప్రధానాంశముగా ఉంటున్నది. సమర్థవంతమైన పంపిణీ విధానము కూడా అవసరం.

వ్యవసాయం విషయంలో కొన్నిలోపాలు జరిగాయి. అందులో ప్రధానమైన దిగుబడులు. ఈ లోపము మూడవ ప్రణాళిక మూడవ సంవత్సరంనుండి గుర్తించబడింది. రైతులకు లభించే ధరలు ఖర్చులు మెరుగ్గా వుంటున్నాయి.

సరుపుల ప్రాధాన్యమును గుర్తించకపోవడం మరొక లోపం. నాల్గవ ప్రణాళికలో ఎరువులకుకూడా ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. 1968—69 నాటికి ఎరువుల ఉత్పత్తి 1.1 మిలియన్ టన్నులు వుంటుంది. నాల్గవ ప్రణాళిక అంతానికి నత్రజని ఎరువుల ఉత్పత్తి 2.4 మిలియన్ టన్నులు కావలసి అవుతున్నాయి. ఈ విషయంలో నాల్గవ ప్రణాళికలో పెద్దయత్నం జరుగుతుంది.

అంతేగాక ఇతర రకాల ఎరువులకు కావలసిన మరి పదార్థాల దిగుమతికూడా ఏర్పాటు జరిగింది. నాల్గవ ప్రణాళిక అంతానికి ఎరువులను దిగుమతి చేసుకోవటానికి అవసరం వుంటుంది. అవసరాలకు, ఉత్పత్తికి మధ్యగల లోటును తగ్గించుటకుగాను మరి పదార్థాల దిగుమతికి గాను ప్రణాళికలో అంతగా ఎక్కువ కేటాయింపు జరిగింది. ఈ పదార్థాలు పరిమితముగా ఈ సంవత్సరం ఎరువుల పరిశ్రమలకి సరఫరా వుండబడ్డాయి.

మరొక లోపము పశువుల. పాలదారులు, పశువులకు సత్తువ లభించకపోవడం. పశువులకు సత్తువ లభించకపోవడం వలన అవి సమర్థవంతమైన పనిచేయలేక పోవడం జరుగుతుంది. ఆహారపు పంటలకు సంబంధించి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. నీటి వనరుల

గంటల పంచాంగం

శ్రీ పరాభవనామ భాద్రపద బహు చవితి 1966 అక్టోబరు 4 మంగళవారం మంద చవితి ఉ. 6–1: కృత్తిక ప. 3–45 వర్జ్యం లేదు.
బహు పంచమి అక్టోబరు 5 బుధవారం బహు పంచమి ఉ. 6–58, రోహిణి సా. 5–5, వర్జ్యం ప. 8–38 ల 10–19 కు; వర్జ్యం రా.10-51 ల 12–30 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవరి యుపకియము తనమవంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ పరాభవనామ భాద్రపద బహు చవితి
మంగళవారం

విద్యార్థి లోకంలో

దేశంలో విద్యార్థిలోకంలో ప్రబలుతున్న అశాంతి అందరినీ ఆందోళనపరుస్తున్నది. ముఖ్యంగా కేంద్ర దేశీయాంగ మంత్రి యీ వ్యవహారాన్ని గురించి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీలో మాట్లాడుతూ ఈ విషయంలో తమ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసివున్నారు. "ఈ అశాంతిని నివారించకపోతే ఒక్క విద్యార్థులేగాక, సర్వులున్నూ విషాదాన్ని భరించవలసి వస్తుంది" అన్నారు.

నిజమే. కాని ఇప్పుడు ఈ అశాంతిసగురించి ఆలోచించేప్పుడు ఒక్క విద్యాశాఖ అధికారులతోను, పోలీసు అధికారులతోను, వైస్ ఛాన్సలర్లతోను మాట్లాడి లాభంలేదు. ఈ వ్యవహారాన్ని గురించి పరిశీలన చేసి, తగు నివారణోపాయాలను సూచించవలసిందిగా ఒక కార్యబృందాన్ని వేయడానికి నిశ్చయించారుగాని, అందువల్ల కూడా చెప్పుకోతగిన ప్రయోజనం వుండుందని అనలేము. అందుకు ఒకటి రెండు కారణాలను ఇచ్చుట ప్రదర్శించవచ్చు.

ఇప్పుడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విద్యార్థిలోకంలో యీ అశాంతినిగురించి చర్చించిన అనంతరం కొన్ని సూచనలు ఈ చర్చనందర్భంలో వచ్చినట్లు పేర్కొనబడుతున్నది. ఈ సూచనలు మొత్తం ఏడుదాకా వున్నాయి. కాని ఇవి పట్టి ఉపశమనవైద్యం పద్ధతిలో వున్నాయిగాని, అసలు విషయాన్ని తరచి చేసినట్టి సూచనలుగా కన్పించడంలేదు. అనగా ఇచ్చుట యీ అశాంతిని గురించి లోతైన ఆలోచన జరగలేదని అర్థం. ఇందుకు కారణం ఏమో చెప్పడం కష్టం.

దేశంలో ఇప్పుడు విద్యార్థులకుగాని, ఇతరులకుగాని ఆదర్శస్థానంలో వుంటూవున్నవారు రాజకీయ నేతలు. దీనితోడు ఇచ్చుట సాంస్కృతికనాయకత్వం అన్నది పూర్తిగా లోపించిపోయింది. అందువల్ల ఇతరులతో పాటు విద్యార్థిలోకానికికూడా రాజకీయ నేతలే ఆదర్శపురుషులు అవుతున్నారు. విద్యాసంస్థలలో రాజకీయ ప్రమేయం బహుముఖాలు వుంటున్నది. అధ్యాపకులు, విద్యారంగంలో పెద్ద పెద్ద హోదాలలోవారు రాజకీయనేతలచుట్టూ తిరగడం, అనలు వృత్తికన్నా, ఇదే ప్రధానం అనుకోవడం జరుగుతున్నది. రాజకీయనేతతో సంబంధంగలట్లు కన్పిస్తున్న అధ్యాపకుల ప్రాభవం అధికం అవుతున్నది. పైగా కొందరు కొందరు "ప్రొఫెసర్లు" గ్రంథాలు వ్రాసి రాజకీయ నేతలకు అంకితాలు ఇవ్వడిము, రాజకీయ నేతలు ఆ గ్రంథములను స్వీకరించడము జరుగుతున్నది. ఈ అన్నింటిని బట్టిచూస్తే, అధ్యాపకవర్గంలోనే రాజకీయాలు ప్రబలాయని, వారికి చదువులు చెప్పడంకన్నా యీరకమైన వ్యావృత్తి అధికం అయిపోయిందని చెప్పడానికి కారణం కన్పిస్తున్నది.

పైగా ఇప్పుడు అధ్యాపకవర్గంలో విద్యార్థుల గౌరవ మర్యాదలను తమ శీలంచేత, పాండిత్యంచేత, ప్రేమానురాగాలచేత పొందగల అధ్యాపకవర్గం కూడా కొరవడిపోతున్నది. ఇందుకు దేశంలో సుశిక్షితులైన అధ్యాపకులు అధికంగా లేకపోవడం ఒక కారణం కావచ్చు. అన్నింటికంటేముఖ్య కారణం ఇచ్చుటకూడా రాజకీయాలే ననిపిస్తుంది. బాగా మార్కులు వచ్చినా, రాకపోయినా, రాజకీయపు ప్రాపు వుంటే ఇబ్బందిలేదన్న అభిప్రాయం ఒకటి దేశంలో బలిసిపోయింది. ఇన్ని విషయాలు ఇట్లావుండగా విద్యార్థిలోకంలో విపరీతభావాలు ఉద్భవం చెందడానికి, ఆ విపరీతభావాలు కార్యరూపం ధరించినప్పుడు దాదాపు అరాజకస్థాయి అందుకొంటూ వుండటానికి, వేరే ఇతర కారణాలకోసం అన్వేషించడం తొట్టెలో పిల్లవాని కోసం వూరంతా వెదకడంగా మాత్రమే వుంటుంది.

ఈ పరిస్థితులకు తోడు మన చుట్టుప్రక్కలవున్నకొన్ని దేశాలలోకూడా విద్యార్థిలోకంలో అలజడులు వ్యాపిస్తున్నాయి. ఇండోనీషియాలో, చైనాలో వస్తుతః యీ రకమైన పరిస్థితిని ఇంకోరూపంలో చూస్తున్నాము. అచ్చట రాజకీయవేత్తలు తమ ప్రయోజనాలకోసం విద్యార్థిలోకాన్ని వాడుకుంటున్నారు. అటువంటి భావాలుకల రాజకీయవేత్తలు, రాజకీయపక్షాలు మనదేశంలో లేవని అనలేము. అందువల్ల ఈ విద్యార్థిలోకంలో అశాంతి వ్యవహారాన్ని గురించి ఏకదేశంగా, మనస్సును మూసుకొని చూచి లాభంలేదు. ఈ అశాంతియొక్క సర్వమైన ఆనుపానాలను పరిశీలన చేయవలసి వుంటుంది. ఇది జరగడానికి దేశంలో అధికారంలోవున్న, అధికారంలో లేని రాజకీయ పక్షాలవారు, ఆ రాజకీయపక్షాల నాయకులు ఆత్మపరీక్ష చేసుకోవలసిన అవసరంవుంది. తమతమ పద్ధతులు, నడవడికలు ఆదర్శప్రాయంగా వుంటున్నాయా? విద్యార్థిలోకం మీద తమ నడవడికలు ఎటువంటి ముద్రను వేస్తున్నాయి? ఈ రకమైన పరిశీలనం చాలా ముఖ్యమైంది. ఎందుచేతనంటే, మన దేశం యొక్క అదృష్టమో, దురదృష్టమో, రాజకీయనాయకులే జీవితంయొక్క సర్వమార్గాలను తీర్చేవాళ్లు, ఆదర్శస్థానంలో వుంటూవున్నవాళ్లు అయిపోయినారు. అందువల్ల మన రాజకీయ నాయకత్వంలో వున్న అవ్యవస్థకు, విద్యార్థులలో కంలో ప్రబలుతున్న అశాంతికి వున్న ప్రత్యక్ష పరోక్ష సంబంధాలను పరిశీలించి, వానిని చక్కదిద్దుకుంటే, ఈ అశాంతికి అయిన కారణాలను కొంతకు కొంతగా రహితం చేసుకొనడానికి వీలువడుతుందేమో ననిపిస్తుంది. ఈ విషయాన్నిగూర్చి ఒక్క రాజకీయ వేత్తలేగాక, విద్యారంగంతో సంబంధంవున్న సర్వులున్నూ కూడా శ్రద్ధపట్టి ఆలోచించవలసి వుంది.

జాతీయ ఆహార బడ్జెట్ ఆవశ్యకత

17 ఏండ్లక్రితం శ్రీ కె. ఎం. మున్షి మన ఆహారమంత్రిగా ఉండినారు. అప్పుడే ఆయన "అధికాహారోత్పత్తి" ప్రచారానికి ప్రారంభోత్సవం జరిపిరు.

ఆహార విషయంలో తాత్కాలికమైన విపత్తు సంభవించేందుకు మనకున్న వనర్లను సమీకరించేందుకు ఒక పంథాలో మన కృషి ఏకోన్ముఖంగా జరిగేట్లు చూచేందుకే యీ ప్రచారమని మనకందరికీ తెలుసు. అయినప్పటికీ భారత దేశంలో అహారకొరత తాత్కాలికమైనదికాదు. ఇది దీర్ఘ వ్యాధి వంటిది.

భారత పరిపాలకులకు ఆహారసమస్య జటిలమైనదిగా వుంటుందనేందుకు తగినన్ని సూచనలు దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన వెంటనే కనిపించాయి. అయినప్పటికీ, దురదృష్టవశాత్తు మనము యీ నాటికికూడా ఆహార సమస్య శాశ్వత స్వరూప స్వభావాలను ఆకళింపు చేసుకున్నట్లు కన్పించడంలేదు. మరోవిధంగా చెప్పాలంటే ఆహారరంగం విషయంలో మనము ప్రచారదశను దాటి మరో అడుగు ముందుకు వేయాల్సివున్నది.

ఆహారధాన్యాల విధానసంఘం యిటీవలే ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. అందులో ఆహార సమస్య తీవ్రతను మనము సరిగ్గా ఆకళింపు చేసుకోలేక పోయామన్న విషయం విశదీకరించబడినది. ఆహార సమస్య తీవ్రతను సరిగ్గా ఆకళింపు చేసుకోలేక పోవడమువల్లనే నిజమైన జాతీయ ఆహార విధానమును మనము యిప్పటివరకు రూపొందించుకోలేదు.

ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచడం, దేశంలో మిగులు రాష్ట్రాలు తరుగు రాష్ట్రాల మధ్య ఆహారధాన్యాలు సక్రమంగా పంపిణీ అయ్యేట్లు చూడటం, తగినంతగా ఆహార ధాన్యాల "బఫర్" నిల్వలు చేసుకోవడం, గిడ్డంగులలోను రవాణాసందర్భంలోను ఆహార ధాన్యాలు నష్టమై పోకుండా చర్యలు తీసుకోవడం, ప్రజలకుఅంతగా యిబ్బంది కలుగని విధంగా ఆహారధాన్యాల పంపిణీ జరిగేట్లు చూడటం— ఇలాంటి ముఖ్యమైన విషయాలలో యిదమిద్దమైన ఆదేశాలిచ్చేందుకు నిజమైన జాతీయఆహార విధానముఅవసరము.

ఆహార ధాన్యాల విధాన సంఘము అభిసంధార్హము. ఎందుకంటే అది ప్రయోజనకరమైన నివేదికను సమర్పించింది. అది నిజమైన దోవను చూపిస్తుంది. ఆ నివేదికలో సాధ్యమైన, శాస్త్రీయమైన ఆహారవిధానము యొక్క ముఖ్యాంశాలన్నీ వున్నాయి. జాతీయ ఆహారబడ్జెట్‌ను యీ సంఘం సిఫార్సు చేసింది. ఇది చాల ముఖ్యమైన సిఫార్సు. ముమ్మందు మనదేశంలో ఆహార సమస్య పరిష్కారము, సిద్ధమైన జాతీయ ఆహార బడ్జెట్‌ను రూపొందించి అమలు జరుపడం పైనే ఆధారపడి వుంటుందని చెప్పవచ్చు.

ఏబడ్జెట్‌లో నైనావున్న వనర్లను విపరంగా చూపించి, ఎక్కువ ప్రయోజనకరంగా వాటిని ఎట్లా ఉపయోగించుకోవాలో ఆదేశించడం జరుగుతుంది. ఇందులో సూచ్యములుగా మరిరెండు అంశాలు కూడా ఉన్నాయి. (1) కొరతలు ఉంటే, కేటాయింపులను తగ్గించడంద్వారాను, యితరపద్ధతుల చర్యలద్వారాను ఆకొరతలను తగ్గించడం. (2) కాలక్రమేణా కొరతలు అనేవి లేకుండాపోయి, వాటిస్థానే తగినంతగా వనర్లువుండేందుకు అనుగుణమైన పరిస్థితులను కల్పించడం.

జాతీయ ఆహారబడ్జెట్‌లో రెండు ప్రధానాంశాలు ఉంటవి. అవి (1) ఆహారధాన్యాల సరఫరాను పెంచడం. (2) అభ్యమయ్యే ఆహార ధాన్యాలను పంచుకోవడం. ఆహారధాన్యాల సరఫరాను పెంచేందుకు చాల మార్గాలున్నాయి. వాణిజ్యపు పంటల, ఆహారపు పంటల రీగుబడిని పెంచడం, దుబారా కాకుండా చూడటం, జనాభా పెరుగుదలను అరికట్టడంవల్ల దేశంలో ఆహార నిల్వలను పెంచవచ్చు.

ఆహారరంగంలో ప్రణాళికలు విఫలమవడానికి ఒకసాకు తరచు చెప్పుకుంటున్నారు. అదేమంటే మనదేశము చాల పెద్దదని, సువిశాలమైనదని. అధికాహారోత్పత్తి ప్రాముఖ్యతను గురించి దేశములోని 5కోట్లమంది వ్యవసాయదారులకు చెప్పడం సాధ్యం కాకపోవచ్చు. అయితే వారిలో నగరమందికైనా తెలియజేస్తే ఆహారధాన్యాల ఉత్పత్తి బాగా పెరుగుతుంది.

అధికాహారోత్పత్తి ఉద్యమాన్ని ప్రారంభించేందుకు తగిన భూములను ఎన్నుకోవాలి. ఆభూములకు నీటిసరఫరా వసతి వుంటుందనే హామీఉండాలి. అలాంటి భూములలో మిశ్రమజాతి విత్తనాలు వేస్తే, 600 శాతము మొదలుకొని 1500 శాతంవరకు ఫలసాయం వస్తుంది.

ఆహారధాన్యాల సరఫరాను పెంచేందుకు మరొకమార్గమున్నది. అదేమంటే అన్ని స్థాయిలలోను ఆహారధాన్యాలు వ్యర్థమై పోకుండా చూడటమే. వంటకోతలు మొదలు బాగా వంపిటివరకు అన్ని దశలలోను ఆహార ధాన్యాలు పెద్దగా నష్టమైపోతూన్న అభిప్రాయానికి సమము అలవాటుపడిపోయాము. (పేంది పట్టెకవల్ల ఆయాదశలలో ఎంత శాతముధాన్యము వ్యర్థంగా నష్టమైపోతున్నదీ తెలుస్తుంది.

	నష్టశాతం
1. పొలంలో	25
2. గిడ్డంగులలో, రవాణాలో ఎలుకలవల్ల, చీమవల్ల	15
3. మరపట్టడంలో	5–7
4. ప్రాసెసింగ్‌లో	8–12

ఈనష్టాలను తగ్గించుకునేందుకు మంచి అవకాశము వుంది. ఈ నష్టాలను పూర్తిగా తగ్గించుకున్నా దేశంలోఆహార ధాన్యాలు మరింత ఎక్కువగా లభ్యమవుతాయి.

దేశంలో తలసరి అభ్యమయ్యే ఆహారధాన్యాలను పెంచేందుకు జనాభా పెరుగుదలను అరికట్టడము మరొక మార్గం. జనాభా పెరుగుదలను అరికట్టడమనేది దీర్ఘకాలికప్రణాళిక అయితే యీ దశలో అవసరమైన దేమంటే కుటుంబనియంత్రణ కార్యక్రమంలో ప్రజల సామూహికంగా పాల్గొనేట్లు చేయడమే. జనాభా పెరుగుదలను అరికట్టడము అర్థికంగా కూడా అవసరమే. ఇందులో మతసంబంధమైన అభిప్రాయాలకు అవకాశమేలేదు. మరో ఒకు సంవత్సరాలలో మన జనాభా 7న్నర కోట్లు పెరుగుతుందంటే జనాభా పెరుగుదలను అరికట్టడం ఎంతలవసరమో చెప్పనవసరం లేదు.

జాతీయ ఆహార బడ్జెట్‌లో ప్రధానాంశమేమంటే మిగులు ధాన్యాలను మిగులు రాష్ట్రాలు తరుగు రాష్ట్రాలమధ్య పంపిణీ చేయడము. మిగులు ప్రాంతాల నుండి ఆహారధాన్యాలను సంపాదించడం తరుగు రాష్ట్రాలకు నానాటికి కష్టతరమై పోతున్నది. మిగులు రాష్ట్రాలలో అభ్యమయ్యే మిగులు ఆహార ధాన్యాలను తరుగు రాష్ట్రాలకు పంచినా దేశం మొత్తం మీద ఆహారధాన్యాల కొరత పోదనే మాట నిజమే. అయినప్పటికి మిగులు రాష్ట్రాలలో మరింత ఉదారంగా వ్యవహరిస్తే తరుగు రాష్ట్రాల ప్రజల కష్టాలు కొంతరకైనా తగ్గుతుంది. సక్రమంగాఆహారధాన్యాల పంపిణీ జరిగేట్లు చూచేందుకు ప్రధాని అధ్యక్షతన జాతీయ ఆహారమండలిని ఏర్పాటు చేయాలని ఆహారధాన్యాల విధాన సంఘం సూచించింది. కాని యిది పరిపాలకుల నైపుణ్యాలకు సంబంధించిన సమస్య. రాష్ట్రాలలోని తమ అనుచరులలో సరైన నైపుణ్యాని పరిపాలకులు తీసుకు రాగలగాలి. లేకపోతే యిలాంటి మండలులు అరడజన్ ఏర్పాటుచేసినా ప్రయోజనముండదు.

బఫర్ నిల్వకింద ప్రతిసంవత్సరము 10 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను నిల్వ చేయాలని ఆహారధాన్యాలవిధానసంఘం సిఫార్సు చేసింది. ఇందులోపల్ల దేశంలో లభ్యమయ్యే ఆహార ధాన్యాలు మరీ తక్కువై పోతాయి. అంతేగాకుండా, సహాయార్థం ప్రపంచంలో లభ్యమయ్యే ఆహారమంకూడా శీఘ్రగతిని తగ్గిపోతున్నది. ఆహార సహాయాన్ని కోరే దేశాలు ఎక్కువై పోతున్నాయి.

ఈవాస్తవిక విషయాలన్నీ మన ఆహార సమస్య విషయంలో ఆందోళనను కల్గిస్తాయి.

శాస్త్రీయమైన జాతీయ ఆహార బడ్జెట్‌ను అమలు జరుపడంవల్లమాత్రమే మనమం యీ విపత్తునుండి తప్పించుకోగలుగుతాము.

కర్నాటక సంగీతంలో అమెరికన్ గానకచ్చేరి

మద్రాసు, అక్టోబరు 1: "ఈరోజు కర్నాటక సంగీత చరిత్రలో, భారత్ అమెరికా సాంస్కృతిక సంబంధాల చరిత్రలో ఒక అపూర్వమైన దినం. పట్టుదల, అభిరుచి వుంటే మానవుడు సాధించలేనిది ఏదీలేదనీ శ్రీ హిగిన్స్ నిరూపించారు." అని మద్రాసు రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. ఎస్. వెంకట్రామన్ అమెరికన్ యువకుడు శ్రీ హిగిన్స్ కర్నాటక సంగీత కచ్చేరిని అభినందిస్తూ ప్రసంగించారు.

దాక్షిణాత్య విద్వాంసుల లెవలికి తీసిపోని విధంగా శ్రీ హిగిన్స్ కర్నాటక సంగీతాన్ని పిడి వినిపించారని ఆయన మెచ్చుకున్నారు. ఆయన శతకార్యక్రమంలో అతిథిగా పాల్గొన్నారు.

ఎటువంటి అడ్డుగోడలు లేని సంగీతం ద్వారా ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలనే ఆకాంక్షను ఆయన వెలిబుచ్చారు.

నిన్న అమెరికన్ యువకుడు శ్రీ జాన్ హిగిన్స్ శ్రీకృష్ణ గానసభలో సుమారు మూడు గంటలసేపు ప్రశంసనీయంగా వచ్చేరీ చేశారు. ఈయన పాడినవి చాలావరకు త్యాగరాజకీర్తనలు కర్నాటక సంగీతంలో ఆయనకున్న అద్భుతమైన పాండిత్యాన్నిచూసి సభికులు ఆనందంతో కూడిన ఆశ్చర్యాన్ని పొందారు. రాగాలపన స్వరకల్పన పీటిలో రంగం,తానం, పల్లవిని అద్భుతంగా పాడి వినిపించారు. దేవగాంధారి, తోడిరాగాలను ఆయన ఎంతో చక్కగా పాడారు. శాస్త్రీయమైన గొంతుకతో, గమకాలతో తాళయుక్తంగా పాడుతూ ఆయన తాన భారతీయవిద్వాంసు లెవలికి తీసిపోనని నిరూపించుకున్నారు.

ప్రముఖ వైణిక విద్వాంసుడు శ్రీఎస్. బాలచందర్ (శ్రీ హిగిన్స్ పాండిత్యాన్ని ప్రశంసించారు. 'దేవగాంధారి' రాగాన్ని పాడటంలో ఆయన అద్వితీయమైన ప్రతిభను చూపించారని శ్రీ బాలచందర్ అన్నారు.

శ్రీ హిగిన్స్‌భారతీయ దుస్తులు లాల్చీ, ధోవతిని ధరించి సుడుట తిలకంపెట్టుకుని వచ్చారు. అందరూ క్రింద పరించేసుకుని కూర్చుని కచ్చేరి ప్రారంభించారు. శ్రీ హిగిన్స్ 'ఎందరో మహానుభావులు' కీర్తనతో కచేరి ప్రారంభించి చేతులు జోడించి'అందరికీ వందనములు' చేశారు.

వక్కవాద్యాలను వాయించిన శ్రీ త్యాగరాజన్ (వైలిన్) శ్రీ రంగనాథన్ (మృదంగం) శ్రీ నాగరాజన్ (కంజిరా) తమ పాండిత్యాన్ని ప్రదర్శించినప్పుడు ప్రశంసలను అందుకున్నారు.

శ్రీ కృష్ణగానసభవారు శ్రీ హిగిన్స్‌కు ఒక పుస్తక కూపను బహుకరించారు. దానిని శ్రీ వెంకటామన్ శ్రీ హిగిన్స్‌కు అందచేశారు.

ప్రారంభంలో గాన సభ కార్యదర్శి శ్రీ ఆర్. యజ్ఞరామన్ సభికులను ఆహ్వానించారు.

కచ్చేరికి అమెరికన్ కాన్సుల్ జనరల్ (శ్రీ ఫ్రాంక్లిన్, (శ్రీమతి ఫ్రాంక్లిన్ హాజరైనారు.

శ్రీ హిగిన్స్ 26 సంవత్సరాల అమెరికన్ యువకుడు . వెస్లియన్ విద్యాలయంలో ఆయన ఎత్నో మ్యూజికాలజీలో ఎం. ఏ. పట్టాను తీసుకున్నారు. 1964 లో ఫుల్ బ్రైట్ స్కాలర్‌షిప్‌తో ఆయన భారత దేశానికి వచ్చారు.

భారత దేశానికి రాకముందునుంచి ఆయన కర్నాటక సంగీతాన్ని గురించి అనేక పుస్తకాలను చదువురూపుండేవారు. అమెరికాలో సుప్రసిద్ధ భారతీయ వర్తకి బాలాసరస్వతి నాట్యప్రదర్శనను చూసినప్పుడు శ్రీ హిగిన్స్‌కు కర్నాటక సంగీతాన్ని నేర్చుకోవాలనేలాలాష కలిగింది.

మద్రాసు విశ్వవిద్యాలయంలో సంగీత శాస్త్రాచార్యుడు శ్రీ టి. విశ్వనాథన్ ఈయనకు గురువు. బాలారో కాలు పెట్టినప్పటినుండి నెలంకర్లా శ్రీ హిగిన్స్ లంజా పూరుత్యాగరాజోత్సవాలలో కచ్చేరి చేసి పండిత పామరుల ప్రశంసలను అందుకున్నారు. అన్నామలైవిశ్వవిద్యాలయంలో కచేరి చేశారు.

ఆయన యిప్పుడు తెలుగు నేర్చుకుంటున్నారు. భరత నాట్యంలో సంప్రదాయసిద్ధమైన నృత్య సంగీతాన్ని గూర్చి పరిశోధన చేస్తూ పి. హెచ్. డి. డిగ్రీకి కృషి చేస్తున్నారు.

అమెరికన్లను భారతీయసంగీతం విశేషంగా ఆకర్షిస్తున్నదనటానికి ఈయన నిదర్శనం. శ్రీ హిగిన్స్ అకుంఠిత దీక్షతో కర్నాటక సంగీతాన్ని తదీక్షతో కర్నాటక సంగీతాన్ని నేర్చుకుని దాగిలో నేర్చుకుని గడించారు. ఆయన రోజుకు పదిహేను గంటల సేపు సాధకంచేస్తారంటే ఆయన దీక్ష ఎటువంటిదో గ్రహించుకోవచ్చును.

భూమి శిస్తు రద్దుచేయాలి

తమిళనాడు కాంగ్రెసు సంఘం సూచన

కరైకుడి, అక్టోబరు 3: భూమిశిస్తు రద్దు చేయాలనీ, ఆహారధాన్యాల వ్యాపారం జాతీయం చేయాలనీ తమిళనాడు కాంగ్రెసు సంఘం యిక్కడ ఒక తీర్మానంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది

ఈ తీర్మానాన్ని మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రతిపాదించగా, రామనాథ్ రాజా బలపర్చారు. దాదాపు అరుగురు యీ తీర్మానంపై మాట్లాడారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి తన ప్రసంగంలో మద్రాసురాష్ట్రంలో భూమిశిస్తు వలన రు. 6 కోట్లు మాత్రమే ఆదాయం లభిస్తున్నదనీ, అందులో సగభాగం అదివసూలుచేసే యంత్రాంగంపైనే ఖర్చవుతున్నదనీ, యీ మొత్తాన్ని తేలికగా యితరత్రా రాబట్టుకోవచ్చునని అన్నారు.

సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ కూడా హాజరైనారు.

వ్యాపారాయక ఉత్పత్తులకు సరసమైన ధరలు నిర్ణయించాలనీ, రైతులకు సక్రమంగా ఎరువులు, మంచి విత్తనాలు, నీటివసతి మొదలయినవి చేసినట్లయితే సరఫరా చేయాలనీ తీర్మానంలో అభ్యర్థించారు. అదే విధంగా వ్యవసాయాభివృద్ధికి పంటలభీమా, పశువులభీమా, పథకాలు అమలు జరపాలని తీర్మానంలో పేర్కొన్నారు.

సాంకేతిక విద్యాసంస్థలలో సహా, కళాశాలస్థాయివరకు ఉచిత విద్యాబోధనకు అవకాశం కల్పించాలని రాష్ట్ర కాంగ్రెసు సంఘం కోరింది.

శాస్త్రి పేరుతో అవార్డులు: శ్రీమతి లలితాశాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, అక్టో 3: స్వర్గీయ లాల్‌బహదూర్‌శాస్త్రి అధికారనివాసమైన జన్‌పథ్‌లోని 10 వ నెంబరు భవనాన్ని పలువురు ప్రజలు దర్శించారు. ఈ సందర్భంలో శ్రీమతి లలితాశాస్త్రి ఒక ప్రకటనచేస్తూ తన భర్తయైన శ్రీ లాల్ బహదూర్ జ్ఞాపకార్థం అవార్డులు—బహుమతులు ఏర్పాటుచేసేనిమిత్తం, గత సంవత్సరం నుంచి ఏటా రు. 551 విలువ యివ్వదలచినట్లు ప్రకటించారు. వీటిని 11 పాఠశాలకు యివ్వడం జరుగుతుందన్నారు.

గాంధిజయంతిని పురస్కరించుకొని 'ఢిల్లీకే పన్స్‌విభాగం' ప్రకటించిన 'మహాత్మాగాంధి పనుధైక ప్రవచనము'' అనే ఒక గ్రంథంలో రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఒక వ్యాసం వ్రాస్తూ, ఆ పనుధైక ప్రవచాన్ని స్థాపించాల్సిన్నట్లయితే, ఆ భావాన్ని ప్రతిచేకును, ప్రతి హృదయాలోను అమలు జరపవలసిఉంటుందని స్పష్టం చేశారు.

భారత్ యీ గ్రంథంలో ఆచార్య కృపలాని, కాకాసాహెబ్ కాలేల్కర్, ఆర్. ఆర్. దివాకర్ ప్రభృతుల రచనలున్నాయి.

మహాత్మాగాంధి జయంత్యుత్సవాలు యింకా శ్రీనగర్, పంజాబ్ రాష్ట్రాలలోని లుధియానా, లూధియానా, యితర కేంద్రాల్లోను, బొంబాయి, కలకత్తా, భోపాల్, తిరువేంద్రం మొదలైన రాష్ట్ర రాజధాని నగరాల్లోను మహాత్ముని స్మరణార్థం నిర్మాణ కార్యక్రమం ఆచరణలో వ్యాప్తంగా జరిగాయి.

శ్రీ శివలెంకశంభుప్రసాద్

మద్రాసు, అక్టోబర్ 3: 'ఆంధ్రపత్రిక' సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారు నిన్న మధ్యాహ్నం హైద్రాబాద్‌నుంచి విమానంలో మద్రాసుకు తిరిగి వచ్చారు.

లేఖలు

దేవునికడపలోని దేవాలయ జీర్ణోద్ధరణ

అయ్యా,

ఆంధ్రప్రదేశ్‌లో శిథిలావస్థలో వున్న, ప్రసిద్ధి చెందిన దేవాలయాల పునరుద్ధరణ విషయంలో తిరుపతి దేవస్థానము వారు చక్కటి కృషి చేస్తున్నారు.

ప్రస్తుత అధ్యక్షులు శ్రీ గాదిరాజు జగన్నాదరాజు శ్రీ అన్నాలరావు గారిలెలెన అభ్యుదయకరమైన ఆలోచనలు, శ్రద్ధకలిగి వుత్సాహంగా పలుదేవాలయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందచేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానము యొక్క ప్రచారమును ఇనుమడింప చేస్తున్నారు. శ్రీకాళహస్తి, శ్రీశైలము, శ్రీ అహోబిలం, శ్రీ భద్రాద్రి రాముల ఆలయములకు యిలోధిక సహాయం అందచేసి, వాటిని అభివృద్ధి పరచటలో తోడ్పడు చున్నారు. అంతేకాక తిరుపతి దేవస్థానం వారే అయిదారు లక్షల రూపాయలతో అవసరమైన మరమ్మతులువూర్తి చేసి నాగలాపురం వేదనారాయణస్వామి ఆలయమును బాగు పరచగలరని దేవాదాయ శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింగరావు చెప్పడం అస్తికుల నెంతో వుత్తేజపరిచింది. అంతేకాక త్వరలో చట్టంగా ప్రకటించనున్న దేవాలయాలబిల్లులో తిరుపతి దేవస్థానం క్రిందకు శ్రీ వేదనారాయణస్వామి దేవాలయమును చేర్చబడిన దని కూడ మంత్రివర్యులు ప్రకటించారు.

కడపకు అతిసమీపమున దేవునికడపయందు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి యొక్క మమ్మూ్మ్ సమాధి ఆలయం కలదు. ఈ స్వామి భక్తులు తిరుమల వెంకటేశ్వర స్వామివారి యున్నారు. ఈక్షేత్రం తిరుమల—తిరుపతికి తొలి గడపగా ప్రసిద్ధి పొందినది. తిరుమలకు వెళ్లేముందుగాని తిమ్మగుగని ఈస్వామిని వేలాది యాత్రికులు విధిగా దర్శించి, పూజలు జరిపించి వెళ్తారు. ఇందువల్ల ఈ దేవస్థానం యొక్క ఆవశ్యకతయు స్పష్టముగా తెలుస్తున్నది.

ఈ ఆలయానికి ఒక ట్రస్టుకలదు. కాని తగినంత శ్రద్ధ లేనిచే దేవాలయము జీర్ణావస్థ పొందుచున్నది. తిరుమల యందు జరిగే అన్న పుష్పవములు యిక్కడకూడ భక్తజనులతోడ్పాటులో జరుగు తుంటవి. అశ్రద్ధ కారణంగా తెప్ప ఉత్సవం జరగడం లేదు. మరో పది సంవత్సరాలు గడిస్తే జరిగేపుష్పవాలు ఆలయం ఎంత అధ్వాన్న స్థితికి వస్తాయో యని భక్త జనులు భీతిల్లుచున్నారు.

తిరుమల వెంకటేశ్వరస్వామి తిరుకలిగి రాయలసీమ యందే వెలసి, చుట్టూజిల్లాల జనులకే గాక, రాజధాని వైపునుండి వచ్చే యాత్రికులకుకూడ ప్రథమదర్శనం చేసుకోవాలన్న ఆకర్షణ కలిగిస్తున్న ఈదేవళము యిలా జీర్ణము కానివ్వడం క్షంతవ్యముకాదు. ఈదేవాలయ అభివృద్ధికి అవుదవుడుట్రస్టు బోర్డుకు అటు అధికారులకు యిటు దేవస్థానము వారికి విశ్వసములు పంపుతున్నట్లు తెలుస్తున్నది. కాని తగినంత సహాయం లభ్యం కావడం లేదు.

ఏమైనా దూర ప్రాంతాలయందున్న యితర పెద్దగుల ఆలయాలకు ఎంతో ధనం యిచ్చి అభివృద్ధి సరుస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంవారు రాయలసీమయందే వెలసి భక్తజనులనెంతో ఆకర్షిస్తున్న దేవుని కడపలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయాన్ని అభివృద్ధి పరచుటకు కూడా ఆలోచించాలని కోరుచున్నాము.

ఒకపర్యాయము శ్రీ గాదిరాజు జగన్నాథరాజు గారు విచ్చేసి ఈప్రాంతమును, ఈక్షేత్రమును సందర్శించి తగు విధముగ అభివృద్ధి పరచి, నిత్యకల్యాణం, పవ్రతోరణం చేయాలని అధ్యర్థిస్తున్నాం. ఈదేవస్థానమును కూడా తిరుమల—తిరుపతి దేవస్థానముక్రింద నే చేర్చడం కూడా బాగుంటుందని పలువురు అభిలషిస్తున్నారు.

తిరుమల దేవస్థానం కమిటీవారు దేవాదాయ శాఖాధికారులు, మంత్రివర్యులు తప్పక ఈదేవాలయమును సందర్శించి జీర్ణోద్ధరణ గావించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

(కడప) జె. సి. సుబ్బయ్య

* * *

అది ఆంధ్ర క్రైస్తవులకు అన్యాయం

అయ్యా!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1966జూలై 29వ తేదీన జారీచేసిన జి. వో. ప్రకారం, క్రొత్తగా తయారుచేసిన వెనుకబడిన తరగతుల జాబితానుండి అది ఆంధ్రక్రైస్తవుల తెగకు చెందినవారని తొలగించడమైనది. ఈవుత్తరువు చాలామందిని నిరుత్సాహపరిచి ఆందోళనకు దారి తీసినదని చెప్పుట అతిశయోక్తి కాదు. ఈక్రిందితెల్పబడిన కారణాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సానుభూతితో పునఃపరిశీలించి తిరిగివారిని వెనుకబడిన జాబితాలో చేర్చవలసినదిగా మనవి చేసికొనుచున్నాను.

ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వము చేత తయారుగావించబడిన చేత జాబితా ప్రకారం అది క్రైస్తవులు వెనుకబడిన తరగతు

తూర్పుపాకిస్తాన్‌లో తుపాను బీభత్సం

350 మంది మరణం

ఢాకా, అక్టోబర్ 2:

తూర్పుపాకిస్తాన్ కోస్తా ప్రాంతంలోను, బాని నదీముఖ దీవుల లోను, నిన్న చెలరేగిన తుపానువల్ల సుమారు 350 మంది మరణించినట్లు వార్తలందాయి.

చిటగాంగ్‌కు 15 మైళ్ల దూరంలోగల సాండ్విప్ దీవి లోనే 123 గురు చనిపోయారు. అక్కడికి నౌకాబలానికి చెందిన ఒక నౌక మందులు, ఆహారం, వైద్యులతో సహా వెళ్ళింది.

సైన్యం, రెడ్‌క్రాస్, పోలీసులు, పెద్ద సంఖ్యలో సహాయ కార్యకర్తలు ప్రదేశం చేరారు.

సహాయకులందరు 15 అడుగుల ఎత్తున ఎత్తున లేచిన సముద్రపు అలల తాకిడికి బలికావలసిన పూరిండ్లు, పడిపోయాయి. పశువులు కొట్టుకుపోయాయి.

ఈ తుఫాను దెబ్బకు గురియైన దీవులు 30. మొత్తం ఐదు కోస్తా జిల్లాలలోను 15 లక్షలమంది నిరాశ్రయులయ్యారు. వరదలకు భయపడి వాళ్లమయినట్లు సంబల. ఈ తుఫానును పూర్తిగా ధృవీకరించలేదు. చిటగాంగ్‌కు సమీపంగా దిగువగల దీవులలో మరితంగా జనసమ్మర్దం సంభవించింది. అక్కడి ఎక్కువ జనాభా చెట్లపట్టి అమ్మకం చేస్తూవుంటారు. మరియుతో వెళ్లిన నౌక ఏమాత్రం దీని తెలియలేదు.

దీవులలో ఏం జరుగుతున్నదీ తెలుసుకోవడంకోసం రెండు హెలికాప్టర్లు నేడు చిటగాంగ్‌నుంచి బయలుదేరివెళ్లాయి. చిటగాంగ్ రేవు పూర్తిగా మునిగిపోయింది. ఆరడుగుల ఎత్తున లేచిన సముద్ర తరంగాలు విద్యుత్తు ప్రసార మార్గాలను పాడు చేశాయి. నేడు బస్తాలు 4 లక్షలుండే 8 గంటలసేపు టికెట్లు నాశనమయినట్లు వార్తలు.

బాధితులకు తక్షణ సహాయం అందేటట్లు ఏర్పాటు చేశారట్టుడు శ్రీ అయూబ్‌ఖాన్ ఆదేశించారు.

లూథ్ పాకిస్తాన్ గవర్నరు తుపానుకు గురయిన ప్రాంతాలు. మీరాపుర్‌లో చూసి వచ్చారు. సుమారు లక్షమంది చిటగాంగ్ ప్రాంతంలో నిరాశ్రయులైనారు.

అస్సాంలోని గారో కొండల ప్రాంతంలో కూడా తుఫాను గాలి వీచింది. పెద్దపెట్టున వర్షం కురిసింది. చాలా ఇండ్లు కూలిపోయి జనం నిరాశ్రయులైనారు.

బీహార్‌లో వరద నష్టాలు

బిహార్‌లోని 8 జిల్లాలలో ఇటీవలి వరదల మూలంగా 51 లక్షల 77 వేలమంది జనం కష్టనష్టాలకు గురైనారు. మొత్తం 28 గురు మరణించారు. పశువులు కొట్టుకుపోయి సంభవించింది. సుమారు రు. 29 కోట్ల విలువగల పంటలు పాడయినాయి. 68058 ఇండ్లు కూలిపోవడమో దెబ్బ తినడమో జరిగింది.

క్యూబాలో తీవ్రమైన 'ఇసిజ' బీభత్సం

లూట్సు క్యూబాలోని వారియంట్ రాష్ట్రం 'ఇసిజ' తుఫాను విధ్వంసానికి సరియయింది. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో తుఫాను గాలి వీచింది. రేపు ఫ్లోరిడా, బహామాస్ పైపుగా తుఫాను ప్రయాణించవచ్చని భావిస్తున్నారు.

(శ్రీ) లంకలో 13 మంది మరణం

శ్రీలంకలో అరు పెద్ద వరదలు వచ్చాయి. లక్షమంది నిరాశ్రయులైనారు. 13 గురు చనిపోయారు. ఇరుప్రక్కల నివసించే ప్రజలు సంభవిస్తున్నది.

నైజీరియాలో అల్లర్లు

300 మందికిపైగా మృతులు

లాగోస్, అక్టోబరు 3: మొన్నరాత్రి, నిన్న పుత్తడి నైజీరియాలోని కనోప్రదేశంలో ముస్లిం వర్గపు, ఇతర తెగల మధ్యజరిగిన అల్లర్లలో మనాలు వందలమందికి పైబడ్డారు కాకుండా మరణించి వుంటారని అనుకుంటున్నారు.

ఉత్తర నైజీరియాలోని ఇతర కేంద్రాలలో మరో 150 మంది మరణించి వుంటారని అంచనా.

జూలై నెలలో నైజీరియాలో పోలీసులు తిరుగుబాటు ఐపి ఒకటో అధికార మేజర్ జనరల్ జాన్సన్ అగ్యాంబా బరినీ ప్రభుత్వాన్ని పడగొట్టిన నాటినుండి ఈతేడు తొలిమధ్య పుత్తడిత్త పెరుగుతూ వస్తున్నది.

మొన్న నెలలో జరిగిన సమావేశంలో 'కనో' నుండి వెళ్ళిపోవటానికి ప్రయత్నించిన ఎస్సులు నైజీరియన్ వారిపై కాల్పులు జరిపారు. దీనితో అల్లర్లు ప్రారంభమైనాయి.

పట్టణంలోని నైజీరియన్ సైనికులు తిరుగుబాటు ప్రారంభించారు. నైజీరియన్ కనోలో ఉన్నారు. రోడ్లపై అడ్డుగా కంటెనర్లు పడేసి, వాటిలోని రాళ్ళు పేరేస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెల్పారు. వారికి పోలీసులు సహకరించినట్లున్నారు. తొలుత కత్తులు, పేలుళ్ళు, అయిదులతో నైజీరియన్ సైనికుల సాయం చేశారు.

ఒక వర్గపు నేతాధికారి నైజీరియన్ సైనికులను రెచ్చగొట్టి తిరుగుబాటు ఉత్పన్నం చేయడానికి ఉపయోగించినట్లు కనోలో విమానం నుండి కరపత్రాలు వెదజల్లినట్లు తెలుస్తున్నది.

కైరోలోని చైనా కార్యాలయంలో 'రెడ్‌గార్డ్'ల ఆగడం

కైరో, సెప్టెంబర్ 30: కైరోలోని చైనా రాయబార కార్యాలయంలోని 'రెడ్ గార్డ్' లు కార్యాలయంలోని అనేకమంది సీనియర్ అధికారులను కొట్టారు. మావో చిత్రాలు మినహా కార్యాలయంలో ఉన్న అనేక చైనా నాయకుల చిత్రాలనూ, బొమ్మలనూ గోడలనుంచి తొలగించారు.

ఈ సంఘటన రెండు రోజుల క్రితం జరిగింది. ఈ సమాచారం ఇప్పుడే వెలువడింది. రాయబార కార్యాలయంలోని జూనియర్ ఉద్యోగులు. వీరు కార్యాలయంలోని కొన్ని భాగాలను స్వాధీనపరచుకున్నారు. అయితే మొత్తం మీద కొద్ది సమయం కలిగించారు.

రాయబార కార్యాలయంలోని ఒక పెద్ద మావో చిత్రాన్ని, దానిక్రింద ఎర్రజెండానూ వీరు తొలగించారు.

వనస్పతి చీలక ధరల తగ్గింపు

1 వ తేదీనుంచి అమలు: పరిశ్రమ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 3: దేశంలో వివిధ ప్రాంతాలలోను ఈనెల 1 నుంచి వనస్పతి పై ధరలు కిలో 1 కి 7 పై. నుంచి 32 పై. వరకు తగ్గాయి. చట్టబద్ధ్యా పిటిషన్ కంట్రోలు లేకపోయినా పరిశ్రమలే స్వయంగా ప్రభుత్వం ఆమోదించిన ప్రతిపాదికపై ధరలను క్రమబద్ధం చేసింది.

ఇప్పుడు దక్షిణభారతంలో రెండు కిలోల డబ్బా ధర రు. 11.60 పై. మాత్రమే.

త్రైరాజ్య సమావేశం

ఎజెండాకు సన్నాహం

న్యూయార్కు, అక్టోబరు 3: ఈనెల ఖరున న్యూఢిల్లీలో జరుగనున్న త్రైరాజ్య అధినేతల సమావేశానికి ఎజెండా తయారు చేసి నిమిత్తం నిన్న ఇక్కడ భారత్, నేపాల్, రష్యా, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాల విదేశాంగమంత్రులు తమ సహోద్యోగులతోపాటు కొంతసేపు నిమిషాలసేపు సమావేశమైనారు.

వారు తిరిగి అక్టోబరు 5 వ తేదీనాటికి సమావేశాన్ని వాయిదావేశారు.

ఈలోగా వారి అధికార సహోద్యోగులు సమావేశాన్ని, ఎజెండాను తయారుచేస్తారు, చేశారు.

లక్నోలో గ్రాన్ ఫోటోగ్రాఫర్‌పై దౌర్జన్యం

మేజిస్ట్రేటు విచారణకు ఉత్తర్వు

లక్నో, అక్టోబరు 1: అమీనాబాద్‌లో ముస్లిం ఒక కాలేజీముందు విద్యార్థులకు పోలీసులకు మధ్య ఘర్షణ జరిగిన సందర్భంలో ఒక ప్రెస్ ఫోటో గ్రాఫర్ పై దౌర్జన్యం జరిగిందన్న ఆరోపణలపాటు, రాష్ట్ర ఘర్షణకు గురించి గూడా మేజిస్ట్రేటు విచారణకు ఉత్తరువు చేసినట్లు లక్నోడివిజన్ కమిషనర్ శ్రీ బి. పి. సింగ్ ఎల్లడించారు.

కలకత్తా డాక్ పనివారల సమ్మె విరమణ

కలకత్తా, అక్టోబర్ 1: ఆరురోజులుగా సాగుతున్న కలకత్తా డాక్ పనివారలసమ్మె నిన్న మధ్యాహ్నం ఆగిపోయింది.

ప్రభుత్వం ప్రతిపాదించిన సద్భావం మూలాన, దేశంలోని ప్రధానమైన కలకత్తా రేవులో పనిరాహిత్యరాలు జరుగుతూ వుండవలసిన అవసరం దృష్ట్యాను సమ్మె విరమణకు నిర్ణయం జరిగిందని కలకత్తా డాక్‌పనివారల యూనియన్ కార్యదర్శి ఒక ప్రకటన చేశారు.

వియత్నామ్ పరిష్కారానికి అమెరికా ప్రతిపాదనలు

ఉ. వియత్నామ్‌నుంచి శాంతియుతమైన సమాధానం రాలేదని వాషింగ్టన్ భావం

వాషింగ్టన్, అక్టోబర్ 1: వియత్నామ్ పరిష్కారానికి అమెరికా గురువారం చేసిన ప్రతిపాదనలకు ఉత్తర వియత్నాం ఇంకా శాంతియుతమైన సమాధానం ఇవ్వలేదని సమితిలో అమెరికాప్రతినిధి ఆర్థర్‌గోల్డ్‌బర్గ్ అన్నారు.

ఉ.వియత్నామ్, చైనా ప్రతిపాదనలపై బహిరంగంగా వెల్లడించిన అభిప్రాయాలను శాంతియుతమైన సమాధానంగా అమెరికా ఎంచటం లేదనీ, అని ప్రధానాంశాలకు వ్యతిరేకించిన విధి భావిస్తున్నామనీ కూడా ఆయన అన్నారు.

శ్రీ గోల్డ్‌బెర్గ్ ఈప్రకటన చేయటానికి ముందు అధ్యక్షుడు క్లింటన్‌తో ఒక గంటసేపు సమాలోచనలు జరిపారు.

అమెరికా సంప్రతింపులకు వెనుకాడిన ఘట్టం

1965 లో, అమెరికా బాంబులు వేయటం ప్రారంభించకముందు, ఉత్తర వియత్నాం శాంతి యుత పరిష్కారానికి పంప్రతింపులకు సంసిద్ధత చూపిందనీ, కాని అప్పుడు అమెరికా అందుకు స్పందించలేదనీ ఫ్రెంచి విదేశాంగమంత్రి మారిస్ మూర్విల్ నిన్న ఒప్పుకోవాలి అన్నారు.

ఈమాట నిజంకాదని ఒకవిలేఖరి అనగా ఇది అందరికీ తెలిసిన విషయమే నని ఆయన సమర్థించారు.

కెనడా విదేశాంగమంత్రి పాలోమార్టిన్‌తో వియత్నామ్ వగైరా అంతర్జాతీయ సమస్యలను గురించి సమాలోచనలు జరిపిన మీదట శ్రీ మార్విల్ తరువాయిలో కార్యాలయంలో పత్రికా విలేకరులను కలుసుకొన్నారు. వారి ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ శ్రీ మార్విల్ వియత్నామ్‌లో శాంతికి అమెరికాయే చొరవ తీసుకోవటం అనివార్యమన్నారు. శాంతి సంప్రతింపులకు ముందే అమెరికా తన సేనలను ఎప్పుడు ఉపసంహరించేది తెలుపవలసి వుంటుందని కూడా అన్నారు.

మరి ఉ. వియత్నామ్ సేనల ఉపసంహరణ గురించి అదన సత్యరలేదా అన్న ప్రశ్నకు అమెరికా సేనలమాదిరి విదేశీసేనలు కూడా అయిన జవాబు చెప్పారు. దక్షిణాదిని ఉ. వియత్నామ్ సేనలు వుంటేలవి అమెరికాతో పోరాడుతున్న సేనలలో స్వల్ప భాగం మాత్రమే నని కూడ ఆయన అన్నారు.

శాంతికృషికి పోప్ హామీ

వియత్నామ్‌లో శాంతి సాధనకు శాంతి శక్తుల కృషి చేయటానికి తాము సిద్ధమని పోప్ వాటికన్ సైగాన్‌లో జరుగుతున్న వియత్నామ్ బిషప్పుల సమావేశానికి సందేశం పంపారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ నిన్న చికాగోలో మాట్లాడుతూ వియత్నామ్‌లో అమెరికా గెలవటానికి కావలసిన సంత బలాన్ని ఉపయోగించాలని అన్నారు. 24 మాసాలలో గెలుపు సాధించలేక పోతే ఈసమస్య మరీ ప్రబలమవుతుందనీ, తమకు వద్దనుకున్నా గెలుపొందేదుకు ఏర్పాటయినా తీసుకోవలసి వస్తుందని ఆయన అన్నారు.

ఇదిఇట్లా వుండగా అమెరికా విమానాలు వియత్నామ్‌లోని సైనిక ప్రదేశాలకి రక్షణ ప్రాంతంపై బాంబులు వేశాయి. సైగాన్ శివార్లలో అమెరికా విమానం ఒకటి వియత్నాంగ్ వారిచే కూల్చివేయబడింది.

నిన్న మరి 2500 అమెరికన్ సేనలు దక్షిణ వియత్నామ్‌లో దిగింది. ఉ. వియత్నామ్ పౌరులు సైన్యంలో చేరకుండా తప్పించుకొంటున్న వారినీ, చేరిపోయిన వారినీ గణించడంలో దాదాపు 4500మంది నిలదీసి చేశారు.

మనీలా సభ: భారత్ వైఖరి

మనీలాలో జరిగే వెల జరగనున్న అమెరికా తన్నిత్రి రాజ్యాల సమావేశం గురించి వ్యాఖ్యానించటానికి భారత ప్రభుత్వ ప్రతినిధి నిన్న నిరాకరించారు. 'సమావేశంతో మాకు సంబంధం లేదు. మాకు అభ్యంతరం లేదు' అని ఆయన అన్నారు.

బళ్లారినుండి లోక్ సభకు పోటీ

కాంగ్రెసుకు వి. కె. ఆర్. వి. రావు దరఖాస్తు

మద్రాస్, అక్టోబర్ 1: బళ్లారి నియోజక వర్గమునుండి లోక్‌సభకు పోటీ చేయదలచుకుంటున్నట్లు ప్రణాళికాసంఘం సభ్యుడు డా॥ వి. కె. ఆర్. వి. రావు నేడిక్కడ తెలియజేశారు. అభ్యర్థిత్వముకోసము మైసూర్ కాంగ్రెసుకు దరఖాస్తు పంపినట్లు కూడా ఆయన చెప్పారు.

సమితి కార్యదర్శిగా ధాంట్ కొనసాగే అవకాశాలు

ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 30: "సమితి ప్రధాన కార్యదర్శిగా పదోక దఫాకు ఉథాంట్‌యే ఉండాలి" అని భద్రతా మండలి ఏకగ్రీవంగా వెల్లడించిన అభిప్రాయాన్ని పరిశీలించ గలవని శ్రీ థాంట్‌నిన్న యిక్కడ అన్నారు.

సోవియట్ ప్రతినిధి శ్రీ నికోలాయ్ సెదరెంకో అధ్యక్షతన రహస్యంగా సమావేశమైన భద్రతామండలి సమావేశంలోపై అభ్యర్థన జరిగింది. సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో శ్రీ థాంట్‌యే సమితి కార్యదర్శిగా కొనసాగటం నుండలి సభ్యులు యాభైశాతం అని వెల్లడించటం జరిగింది.

'శ్రీ థాంట్ మరో దఫాకు కార్యదర్శిగా ఉండటానికి అంగీకరిస్తే, అది సభ్యుల ఈప్సితాన్ని పూర్తిగా వెలవేర్చ గలదు. అని ఈ ప్రకటన వెల్లడించింది.

ఈప్రకటనను డా. సెదరెంకో రూపొందించారని, ఇరత సభ్యులు తమ తమ అభిప్రాయాలు కొన్నింటికి అంగీ రాకుండే పద్ధతిన ఆమోదించాలనితెలుస్తున్నది.

శ్రీ థాంట్ పదవీ కాలం సెప్టెంబర్ 3తో ఆఖరవుతుంది. సెప్టెంబర్ 15 తేదీన ఉద్యోగవిరమణ చేయగల పని ఆయన ఆదిలో ప్రకటించారు. తగిన అభ్యర్థి దొరకని పక్షంలో సమితి సమావేశాలు ముగిసే వరకూ, అంటే డిసెంబర్ రెండవతేదీ వరకూ ఉద్యోగంలో ఉండగలమని ఆయన ఆతరువాత ప్రకటించారు.

'సోవియెట్ సైనిక శిక్షణ పద్ధతులు: కొన్ని భారత్‌కు ఉపయోగించవచ్చు'

—జనరల్ కుమారమంగళం

న్యూఢిల్లీ, అక్టోబరు 1: సోవియట్ యూనియన్‌లో అమల్లోఉన్న సైనికశిక్షణ పద్ధతులు కొన్ని "మనకు ఉపయోగకరంగా ఉండవచ్చునని" భారత పదాతిబలాధిపతి జనరల్ పి. పి. కుమారమంగళం తెలియజేశారు.

తాము యిటీవల సోవియట్‌యూనియన్‌లో 15 రోజులు పర్యటించిన సందర్భంలో అక్కడి శిక్షణసంస్థలనుకొన్నిటిని దర్శించి ఉన్నానని వేడిక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ జనరల్ కుమారమంగళం వెల్లడించారు.

సోవియట్ సాయుధబలాల అధిపతి మార్షల్ జకరోవ్ ఆహ్వానంపై భారత పదాతిబలాధిపతి రష్యావెళ్లి ఉన్నారు. తాము అక్కడ రెండుమూడు శిక్షణసంస్థలతోపాటు సోవియట్‌యూనియన్ రెండవ ప్రపంచ సంగ్రామంలో పోరాటం జరిగిఉన్న ప్రదేశాలను చూచివారు ఆయుధాలలో ఎట్లా పోరాడింది పరిశీలించారని ఆయన అన్నారు.

జనరల్ కుమారమంగళం, సోవియట్ పర్యటనలో మాస్కో, లెనిన్‌గ్రాడ్, కీవ్, వోల్గాగ్రాడ్ నగరాలనీ స్టాలిన్‌గ్రాడ్ దర్శించివచ్చారు.

సోవియట్ వాయుకులతో తాము జరిపిన చర్చల్లో భారత- పాకిస్తాన్ సంబంధాలను గురించి ప్రస్తావన మాత్రం జరిగిందనీ, పాకిస్తాన్ పదాతిబలాధిపతి జనరల్ యూసఫ్‌ఖాన్‌తో తాను జరిపిన సమావేశంపట్ల సోవియట్ నాయకులు హర్షం ప్రకటించారనీ ఆయన చెప్పారు.

తాష్కెంట్‌లో ప్రకటన దృష్ట్యా, అంతర్జాతీయ పరిపాలనను ఉద్రిక్తతను నిరోధించే నిమిత్తం భారత పదాతిబలాధిపతి జనరల్ కుమారమంగళం జనరల్ యూసఫ్‌ఖాన్‌తో చర్చలు జరిపి ఒక ఒడంబడిక కుదుర్చుకొని ఉన్నారు. ఆ మరుసటిరోజునే ఆయన మాస్కో వెళ్లి ఉన్నారు.

చైనా అణుశక్తి సామర్థ్యాన్ని గురించితాము వారితో చర్చించి ఉండలేదన్నారు.

సోవియట్ సైనిక సామగ్రి చూడటానికి మొరటుగా కనిపించినప్పటికీ ఎంత తాకిడి నైనా తట్టుకుంటుందన్నారు.

తమ యిరా సోవియట్‌పర్యటనకు ప్రత్యేక ప్రాముఖ్యం ఏదీ లేదని జనరల్ కుమారమంగళం విశదం చేశారు.

వలసల సంఘంలో నాగభూమి ప్రస్తావన

రెవస్కాట్ విఫలయత్నం: పాక్ ప్రతినిధి మద్దతు

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 30: ఐక్యరాజ్యసమితికి సంబంధించిన వలసల ఉప సంఘం సమావేశంలో నాగభూమి సమస్యను ప్రస్తావించడాలని బ్రిటిష్ మతగురువు రెవా వైట్‌హెడ్ స్కాట్ నేడ పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ప్రయత్నం విఫలమయింది. సంఘం ఎదుట వున్న లంకాలకే ఆయన ప్రసంగం పరిమితం చేసుకోవాలని ఆయనను హెచ్చరించడం జరిగింది.

నైఋతి ఆఫ్రికా విషయమై నాలుగవ సంఘం ముందు ఆయన దరఖాస్తు దాఖలు వున్నారు.

'ఇంతకూ రెవ స్కాట్ గవర్నరెండేంటట్లుగా ఏం చెప్తున్నారు? నైఋతి ఆఫ్రికాగురించి ఏదీ రాయలేనిన స్కాట్ ఇచ్చిన సమిలి సమావేశాలలో ఎక్కడా కనుపించడంలేదేమ్ అని పాక్ ప్రతినిధి శ్రీ అహమద్‌అలీ ప్రశ్నించ.

"ప్రపంచంలో మరో చోట ప్రజలు అణచివేయబడుతున్న చోట నేను పనిచేస్తూ వచ్చాను. 'అని రెవ. స్కాట్ సమాధానమిస్తూ నాగభూమి వ్యవహారం ప్రస్తావించారు. ఈఉభయులూ ఈ ప్రస్తావన తేవడానికి ఇలా నాటకం ఆడాలని ముందుగాన ఏర్పడ వేసుకున్నట్లు తేలిపోయింది.

భారత ప్రతినిధి శ్రీ భగవత్ రూఅబాద్ ఇందుకు అభ్యంతరం చెప్పారు. తమ వ్యాఖ్యలు త్వరగా ముగించ వలసిందిగా శ్రీ స్కాట్‌ను అధ్యక్షులు ఆదేశించారు.

తమ సమాధానాలు ముగించ దానికి స్కాట్‌కు అవకాశమివ్వాలని శ్రీ అహమద్ అలీ సలహా ఇచ్చారు. రెవ. స్కాట్ వెస్ట్ నాగభూమి గురించి , రాజీ సంఘంగురించి ప్రస్తావించగా శ్రీ రూ అభ్యంతరం తెలిపారు. దానితో అధ్యక్షులు శ్రీ స్కాట్ సమాధానం అసలు చర్చనీయాంశానికి సరిమితం గావాలని, అసందర్భంగా మాట్లాడ వద్దని కోరారు.

నాగభూమి గురించి శ్రీ స్కాట్ చేసిన ప్రసంగాన్ని రికార్డుల నుంచి కొట్టివేయాలని శ్రీ రూ కోరగా అధ్యక్షులు గమనించామని చెప్పారు.

తెలుగు మహాజన సమాజం ఎన్నికలు

మద్రాస్, సెప్టెంబర్ 29: శ్రీ వి. వేణుగోపాల్ 1966-67 సంవత్సరానికి తెలుగు మహాజన సమాజం అధ్యక్షులుగా ఎన్నికైనారు.

గత ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈక్రిందివారిని ఇతర కార్యనిర్వాహకులుగా ఎన్నుకొన్నారు.

ఉపాధ్యక్షులు: శ్రీ పి. సూర్యారావు, శ్రీ ఇ. కుమార్. కార్యదర్శి: శ్రీ యు. జి. శంకర్, జాయింటుకార్యదర్శి: శ్రీ జి. ఎల్. నారాయణ కోశాధికారి: శ్రీ కె. రఘునాథరావు, కార్యవర్గం శ్రీయుతులు ఎల్. వి. డి. యం. ప్రసాదరావు, వి. మోహన్‌లాలు, యం. నారాయణరావు, ఎస్. ఎం. జయరావు, యం. శ్రీరామమూర్తి, యం భద్రయ్య.

ఎన్. జి. ఓ. లకు మైసూరు ముఖ్యమంత్రి హామీ

బెంగుళూరు, అక్టోబరు 1: వేతన సంఘాన్ని నియమించే విషయాన్ని పరిశీలిస్తామని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు రాష్ట్ర ఎన్. జి. వో. లకు హామీ యిచ్చారు. కేంద్రప్రభుత్వోద్యోగుల కిచ్చే దానితో సమానంగా కరువు భత్యాన్ని పెంచాలన్న ఎన్. జి. వో.ల కోర్కెను, ఇతర అన్ని కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వము తీర్చజాలదని ఆయన అన్నారు.

ఈనెల 6వతేదీన సామూహికంగా సెలవు పెట్టేందుకు ఎన్. జి. వోలు నిర్ణయించి వున్నారు. (స్వ. వి.)

రాకెట్‌ల ప్రయోగంలో హనోయ్‌కి రష్యా శిక్షణ

మాస్కో, అక్టోబర్ 3: ఉత్తరవియత్నాంలో హనోయ్ రాకెట్ నిర్వాహక సిబ్బందికి రష్యన్ నిపుణులు శిక్షణ యిస్తున్నట్లు మొట్టమొదటిసారిగా నిన్న రష్యా అంగీకరించింది.

సైన్యానికి చెందిన వార్తాపత్రిక 'రెడ్‌స్టార్'లో ఈవిషయాన్ని తెలియజేస్తూ ఒక వ్యాసం ప్రచురితమయింది. వార్తాపత్రిక పుత్తర వియత్నాంలో రష్యన్ నిపుణుల శిక్షణ యిస్తున్నట్లు తెలియజేసింది. కాని రష్యన్ నిపుణులసంఖ్య ఎంతో తెల్పలేదు.

వార్తాపత్రిక వియత్నాంలో రష్యన్‌నిపుణుల అనుభవాలను వర్ణించింది. వీరిలో కొందరు అమెరికా బాంబు దాడులను ఎదిరించినవారు లాలో వున్నారు. యుద్ధ సమయాలలో రష్యన్లు చురుకైన పాత్రను తీసుకోలేదని నొక్కి చెప్పుటలో 'రెడ్‌స్టార్' జాగ్రత్త పడింది.

మనిలా సమీపంలో జరుగనున్న వియత్నాం అధినేతల సమావేశాన్ని వాయిదా వేయవలసిందిగా ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు శ్రీ ఫిడెల్ వాల్డోస్ కోరుతున్నారు. సభ నిర్వహణకూడా సమావేశ ఫలప్రదంగా నిర్వహించడానికి వీలుగా సభను వాయిదా వేయాలని ఆయన సూచించారు.

అక్టోబరు 18వ తేదీనుండి అక్టోబరు 24వ తేదీకి ఆరురోజులు సభనువాయిదా వేయాలని శ్రీ వాల్డోస్ కోరుతున్నట్టు ఆయన ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ సమావేశాన్ని ప్రయోగించవచ్చునని తెలిపారు. ఈఉద్రిక్తతను సడలించడానికి ప్రయత్నిస్తూ వియత్నాం వైఖరిని సడలించాలని అమెరికా కోరుతున్నట్టు తెలియజేశారు.

'యుద్ధ సమావేశం'

వియత్నాం సమస్యపై జరుగనున్న విదేశాంగాల అధినాయక సమావేశాన్ని పుత్తర వియత్నాం 'యుద్ధ సమావేశం' గా పేర్కొనింది. ఈసమావేశం విఫలం కాక తప్పదని అన్నది.

హనోయ్ వార్తాపత్రిక ఎన్‌హాన్‌డాన్ ఈ సమావేశం యొక్క యుద్ధాత్మక లక్ష్యం ఏమిటో దాని స్వరూపం వున్నట్లేనున్నదని ఒకవ్యాసంలో వ్రాసింది. ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ఈవ్యాఖ్యాన్ని పునరావృతం చేసింది.

మనిలా అధినాయకుల సమావేశం అంటున్న ఈసమావేశానికి సమరఅధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్ అధ్యక్షత వహిస్తారని, వియత్నాంలోని అమెరికా దురాక్రమణ యుద్ధానికి అమెరికా దాన్లను పుచ్చుకుని సైనికులను సరఫరా చేస్తూ అమలులో చేస్తున్నట్లు రక్తాన్ని అమ్మిన, ఇంకా అమ్ముకుంటున్న గులాములు—అయిదు దేశాలవారు ఆయన మట్టుకు వేశారు.

మూగుతారని ఈవార్తాపత్రిక వ్రాసింది. ఇది యుద్ధసమావేశం అని, అమెరికా ఎన్ని పథకాలు చేసినప్పటికీ సమావేశం విఫలం కాక తప్పదని వార్తాపత్రిక వ్రాసింది.

నిన్న సైగాన్‌కు ఉత్తరంగా దాదాపు 300 మైళ్లదూరంలో హెలికాప్టర్లు చేరవేసిన అమెరికన్ సైన్యాలకు, వియత్నాంగ్‌గెరిల్లాలకు మూడు రోజులసేపు యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో 85మంది ఉత్తర వియత్నామీజ, వియత్నాంగ్ గెరిల్లాలు మరణించినట్టు అమెరికా ప్రతినిధి ఒకరు తెల్పారు.

సెప్టెంబరు 22వ తేదీ 23వ తేదీ రాత్రులలో బిన్‌థ్రాన్‌పూరాష్ట్రంలో సమారు పెయ్యమందు అమెరికన్ సైనికులను,దక్షిణ వియత్నాం సైన్యాలతోఇంపమిందుజబెటాలియన్ సైనికులను పంపివేయుటమో లేక గాయపరచటమో జరిగిందని వియత్నాంగ్ గెరిల్లాలు అంటున్నారు.

మొన్న పుత్తర వియత్నాం ప్రాంతంలో రెండు అమెరికన్ విమానాలు కూల్చివేయబడ నట్లు నిన్న రాత్రి హనోయ్ రేడియో ప్రకటించింది.

బొంబాయి రేవులో సమ్మె విరమణ

బొంబాయి, అక్టోబరు 1: బొంబాయి పోర్టుట్రస్టుకు చెందిన స్టీలుఫ్లోట్, డాక్ మజ్దూర్లసమ్మె యీ మధ్యాహ్నం విరమించబడ్డది.

స్టీలుఫ్లోట్ తిరిగి పనిలోకి వస్తారని గూడా పోర్టుట్రస్టు ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

భారత నౌకాదళం స్టీగో ఆఫీసరు రియల్ అడ్మిరల్ ఆర్. ఎస్. జేమ్, బొంబాయి పోర్టుట్రస్టు అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎస్. నదీకర్ణిలో జరిపిన సంప్రతింపులు ఫలవంతమైనాయని అయిన తెలిపారు.

బస్సు ప్రమాదంలో ఆరుగురి మరణం

రంగూన్, అక్టోబరు 1: గడచినమంగళవారంనాడు ప్రేమ్‌బిల్లో పెంగ్టే పట్టణం ఒక ప్రయాణికులబస్సు రోడ్డుప్రక్కన్న గుంటలోకి దొర్లినడటంలో నుంటలు లేగి ఒకస్త్రీలోసహా మొత్తం ఆరుగురు మరణించారని నిన్న ఇక్కడకు చేరినవార్త తెల్పుతున్నది.

ఈస్త్రీలో సహా మొత్తం ముగ్గురు వెళ్లు కాలి ప్రమాదం జరిగిన స్థలంలోనే మరణించారు. మిగిలిన ముగ్గురు ఆస్పత్రిలో మరణించారు.

లక్నో విశ్వవిద్యాలయంబంద: విద్యాసంస్థలు మూసివేత

లక్నో, సెప్టెంబరు 30: రెండు వారాలవరకూ పోలీసులకు విద్యార్థులకు మధ్య జరుగుతున్న విద్యార్థుల ఆందోళన, నిన్న దవుర్జన్య పంథా తొక్కటంలో లక్నో విశ్వవిద్యాలయాన్ని నేటి నుంచి టుంపు అఖరు వరకు మూసి వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. స్థానిక బాలుర పాఠశాలలను, కళాశాలలను గూడా ఒక వారం రోజులపాటు మూసివేయవలసిరదిగా గూడా ఉత్తరువులు జారీ అయినాయి.

లక్నో నగరంలో నిన్నటి 80 ఆరెస్టులలో సుమారు యింతవరకు మొత్తం 99 మంది విద్యార్థులు అరెస్టు అయినారని తెలియవచ్చింది. స్థానిక విద్యా సంస్థల ముందు పట్ట విద్యార్థులు ఆందోళనలోను విద్యార్థులకు పోలీసులకు మధ్య చెలరేగిన ఘర్షణలో దాదాపు పంద మంది విద్యార్థులు, 75 మంది పోలీసు ఉద్యోగులు గాయపడ్డట్లు తెలిసింది.

5 గంటల సంఘర్షణ

నిన్న మధ్యాహ్నం లక్నో విశ్వవిద్యాలయం ఆవరణలో పోలీసులకు విద్యార్థులకు మధ్య అయిదు గంటలపేపు ఘర్షణ జరిగింది. విద్యార్థులు, పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతూ వారిని చాలా సేపు వేదించారు.

పోలీసులు బాష్పవాయు ప్రయోగానికి పూనుకోగా కొన్ని వందల మంది దాకా ఉన్న విద్యార్థులగుంపు వారిపై రాళ్లు రువ్వటం సాగించారు. పోలీసులు ఉపయోగించిన బాష్పవాయు టాటాలను విద్యార్థులు పోలీసులపై తిరిగి గిరవాటు వేయటం, విద్యార్థులు విసిరిన రాళ్లను పోలీసులు వెనుకకు త్రిప్పి కొట్టటం — యిట్లా చాలా సేపు ఘర్షణ జరిగింది.

మొత్తం మీద 200 బాష్పవాయు టాటాలను పోలీసులు ఉపయోగించారు.

పోలీసులు, విద్యార్థులను విశ్వవిద్యాలయ భవనంలోకి తరిమివేయటం వారు వెనుకకు రాగానే విద్యార్థులు తిరిగి ప్రత్యక్షం కావటం యీ విధంగా దాగుడు మూతలు అలు సాగింది.

అకోలా సమీపంలో పోలీస్ కాల్పులు: 11 మంది మరణం

గోవధ నిషేధానికి ఊరేగింపు జరిపిన ఫలితం

నాగపూర్, అక్టోబర్ 1: ఆకోలాకు సుమారు 50 మైళ్లదూరంలోవున్న రవిపుర అనే పట్టణంవద్ద నిన్న మధ్యాహ్నం, గుంపు చెలరేగి రాళ్లు రువ్వటం, దుకాణాలు దోపిడీ చేయటం, యిళ్లు తగులబెట్టటంలాంటి విధ్వంస చర్యలకు దిగినప్పుడు పోలీసుల కాల్పులు జరుపగా 11 మంది మరణించారు. ఇంకో 43 మంది గాయపడ్డారు. పోలీసులు, మొదటిలా

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలసంఘంతో 11 వ స్థానానికి జరిగిన ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థి శ్రీ కాకాని, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని పూలగొంచిపుట్టి దృశ్యం. చిత్రంలో కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పిప్పరపేని కోటేశ్వరరావు కూడా వున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సమయం 11 వ స్థానానికి ఎన్నికయ్యారు. ఎన్నికయిన తర్వాత ఈ నేత్రంలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, శ్రీ. పి. వి. అధ్యక్షులు తిమ్మారెడ్డి పండితులకు వందనాలు శ్రీ పంజయ్య, గోట్టిపాటి బ్రహ్మయ్య వ్రభృతి ప్రముఖులకు కూడవచ్చు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వారికిరువైపుల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నిక సంఘం 11 వ స్థానానికి పోటీచేసిన అభ్యర్థులు శ్రీ ముత్తారి రాజు, కాకాని వెంకటరత్నంగార్లు.

రాష్ట్ర వార్తలు

కాంగ్రెసు పార్టీలో వైరి వర్గాలు

ప్రతిపక్షాలకు శ్రీ మధులిమాయే సూచన

కర్నూలు, సెప్టెంబర్ 30: కాంగ్రెసు పార్టీలో వైరి వర్గాలు ఉండటము వల్ల, వచ్చే సాధారణ ఎన్నికలలో ప్రతిపక్షాల ప్రయోజనం పొందవచ్చు. అయితే యిందుకు ప్రతిపక్షాలు సమన్వయంగా వ్యవహరించవలసి వుంటుందని సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో పర్యటిస్తూ శ్రీ మధులిమాయే మొన్న యిక్కడికి వచ్చారు. పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ లాంటి పెద్దరాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీలోని వైరి వర్గాలు మమ ఉత్సాహంగా వున్నాయని యీ వైరివర్గాల మధ్య సయోధ్యను శ్రీ కామరాజ్ కుదుర వివ్వరని, దీనిని ప్రతిపక్షాలవారు ప్రయోజనకరంగా వినియోగించుకోవాలని అన్నారు.

ప్రతి పక్షాలతో ఎస్. ఎస్. పి. ఎన్నికల సర్దుబాట్లు

కర్నూలు, సెప్టెంబర్ 29: వచ్చే ఎన్నికలలో కాంగ్రెసును ఓడించేందుకు సంయుక్త సోషలిస్టుపార్టీ అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలతో సహా ప్రతిపక్షాలన్నిటితో ఎన్నికల సర్దుబాట్లు చేసుకుంటుందనిఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ మధులిమాయే చెప్పారు.

శ్రీమధులిమాయే నిన్న ఉదయంయిక్కడకు వచ్చారు. పత్రికా విలేకరులతోమాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి ఎక్కువ డబ్బును సేకరించేదృష్ట్యా కాంగ్రెసు పార్టీ తన ఎన్నికల ప్రచారాలకోసం బ్యాంకుల జాతీయీకరణను కూడా పేర్కొన్నదని ఆయన అన్నారు. (స్వ. వి.)

గానుగల నూనె ఉత్పత్తి సంఘాలకు ముదరా, గ్రాంటు

కడప జిల్లా సమాఖ్య విజ్ఞప్తి

కడప, సెప్టెంబరు 29: కడప జిల్లా గానుగల నూనె ఉత్పత్తిదారుల సమాఖ్య మహాజనసభ గత ఆదివారం యిక్కడ జరిగినది.

సభకు శ్రీమతి వై. యంగమ్మ అధ్యక్షత వహించారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అవ్వారు మబ్బయ్య, కార్యదర్శి శ్రీ పి. వీరనారాయణ రెడ్డి, డా. సి హెచ్. సుందరం గార్లు మాట్లాడుతూ కడప జిల్లాలోని గానుగల నూనె ఉత్పత్తి వంశపారంపర్య ఉత్పత్తి ముదరాను, మేనేజిమెంటు గ్రాంటును రాష్ట్ర ఖాదీ బోర్డు వెంటనే మంజూరు చేయాలని, అడవిపంది పెట్టబడిన సమకూర్చి యీ కరువు కాలంలో వృత్తి పనివారిని కాపాడాలని కోరారు.

ఖాదీ బోర్డు వారి వద్దకు యీ విషయమై కార్యదర్శిని రాయబారము పంపేందుకు సభ తీర్మానించింది.

శ్రీ ఎం. నోబయ్యను కోశాధిపతిగాను, మరో 6 మందిని సమాఖ్య పాలక వర్గ సభ్యులుగాను ఎన్నుకున్నారు.

వ్యవసాయాభివృద్ధికి ముదనూరు పంచాయతీ సమితి కృషి

కడప, సెప్టెంబర్ 30: 1965—66 లో వ్యవసాయ కార్యక్రమాలు ప్రయోగాత్మక పథకాలుఅమలు జరుపడంలో ముద్దనూరు పంచాయతీ సమితి ప్రశంస నీయమైన కృషి చేసింది.

ఈ సమితి ప్రాంతములో సాగులోయుకి అయిన భూమి 86096 ఎకరాలు. 52 శాతం, అనగా 46098 ఎకరాలు మాత్రం సాగు క్రిందకు తేబడినది.నీటి పారుదల సౌకర్యమున్న భూమి 10346 ఎకరాలు మాత్రమే. ఇది సాగులయిన భూమిలో 13 శాతం మాత్రమే.

1965—66 లో రైతులకు 21 ఆయిల్ ఇంజనులు, 19 ఎలెక్ట్రిక్‌మోటార్ పంపుసెట్లు సమితి సరఫరా చేసింది. 30241 మణుగుల రసాయనిక ఎరువులు సరఫరా చేయడమే గాకుండా ఎరువుల ఋణాల క్రింద రు 1లక్ష పంచిపెట్టింది. 22177 టన్నుల కుప్ప ఎరువును తయారు చేసేందుకు రైతులను ప్రోత్సహించింది.

350 ఎకరాలలో జపాన్ పరిసాగు పద్ధతిని ప్రవేశపెట్టారు. ఎరువుగా ఆకు విత్తనాలు 167 మణుగులు సరఫరా చేయడమైనది. మేలిరకం విత్తనాల పద్దు 1182 మణుగులు, రాగులు 405 మణుగులు, జొన్నలు 2914 మణుగులు, చేమంతగడ్డలు 2764 మణుగులు, ప్రత్తిగింజలు 1505 మణుగులు రైతులకు సమితి పంచిపెట్టింది. 235 మేలిరకం వ్యవసాయపు పనిముట్లను కూడా పంచిపెట్టింది.

ఈ సమితి 578 ఎకరాల భూమిని సాగులోకి తేవడమేగాకుండా, 90 ఎకరాలలో భూసార పరిరక్షణకు చర్యలు తీసుకున్నది.

868కిలోంద్రమిసంపోషక మందులు రైతులకు పంచిపెట్టి నస్యపరిరక్షణకు కృషి చేసింది. 103 వ్యవసాయపు బావులను మంజూరు చేసి, వాటికిగాను ఋణాలుగాను, సబ్సిడీగాను మొత్తం రు 12645లు యివ్వబడింది. అదనంగా 228 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించింది. చెరువుల మరమ్మతులు వగైరా పనులకు రు 87529లు ఖర్చు చేసింది.

పశుగణాభివృద్ధి క్రింద యీ సమితి 6అబ్బాయిలను, 75ఫౌల్ట్రీలను, 422కోళ్లను సరఫరా చేసింది. సహకారసంఘం ద్వారా, పన్నుల కాలిక ఋణాలుగా మొత్తం రు 151997 లను పంచిపెట్టింది.

12 పథకాల విద్యాకేంద్రాలను యీ సమితి నిర్వహించింది. 6 పట్టణమందిరాలను ప్రారంభించింది. 14 యువక మండలులను ఏర్పాటు చేసింది. 2 గ్రామ సహాయక శిక్షణ కేంద్రాలను నిర్వహించింది. చింతకుంట గ్రామంలో స్త్రీ సంక్షేమ కేంద్రమును, చిన్నకొమెర్ల గ్రామంలో స్త్రీలకు దుస్తుల తయారీ కేంద్రమును నిర్వహిస్తున్నది.

ప్రాథమిక విద్యావిషయంలో యీ సమితి శీఘ్రగతిని పురోగమించింది. ఇప్పుడు 9లక్షల్రూపాయలతోసహా 144ప్రాథమిక పాఠశాలలు ఉన్నవి. 2800 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 31 మధ్యాహ్న భోజన కేంద్రాలలో 2వేలమంది పిల్లలకు అన్నము పెడుతున్నారు.

గ్రామాలలోని అంగబలమును నిర్మాణాత్మక కార్యకలాపాలకు ఉపయోగించుకునే నేందుకుగాను 1964 ఆళరున యీ సమితిలో ఒక ప్రయోగాత్మక పథకమును అమలు జరపడం ప్రారంభించారు. ఈ పథకానికి రు.170000లు కేటాయించారు. ఈపథకాల క్రింద గ్రామస్థులకు పనులు కల్పించే 22 కార్యక్రమాలను సమితి ప్రారంభించింది. 69వావులు త్రవ్వకానికి ఋణాలు యిచ్చింది. ఈసమితి అధ్యక్షులు శ్రీ జయరాయుడుకృష్ణారెడ్డి.

శ్రీ సుబ్రహ్మణ్యంకు ప్రభుత్వ సన్మానం

చిత్తూరు, సెప్టెంబరు 27: తిరువయ్యూరు త్యాగరాజ సంగీత కళాశాల ప్రిన్సిపాలు సంగీత కళానిధి శ్రీ చిత్తూరు సుబ్రహ్మణ్యం గారి సన్మానసభ శుక్రవారం త్యాగరాజ మండపంలో శ్రీ ఆచంటి జానకిరాం అధ్యక్షతన జరిగింది. ఈ సన్మానమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున, ప్రముఖ కళా, సాహితీ చేతల సన్మానించు పథకం క్రింది చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వై. కృష్ణమూర్తి యేర్పాటు చేశారు. శ్రీరాములు ఆహూతులను పరిచయం చేశారు. సమావేశకర్త శ్రీ కె. వి. నరసింహమూర్తి ఆహ్వాన వచనములు పలికారు.

చిత్తూరు సుబ్రహ్మణ్యంగారి ప్రతిభా విశేషాలను, కర్నాటక సంగీత వ్యాప్తికి దక్షిణ దేశంలో వారు చేసిన కృషిని ప్రశంసిస్తూ తిరుపతిలో ముఖ్యంగా సంగీత కళాశాల స్థానిక త్యాగరాజ సంఘము ద్వారా వీటా కచ్చేరీలు నిర్వహిస్తూ, అందుకు నిష్ణాతులైన విద్వాంసులను తీసుకొచ్చి, తద్వారా తిరుపతిలో సంగీతానికొక సమున్నతస్థానాన్ని నెలకొల్పిన విషయము వివరిస్తూ శ్రీ వి. ఎస్. వెంకటనారాయణ (నెహ్రూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు), శ్రీ ఎం. సదాశివ రెడ్డి ఉపన్యసించారు.

విద్యాశాఖాధికారి కృష్ణమూర్తి ప్రభుత్వం తరపున పట్టు శాలను రు 116 లు నంభావనను బహూకరించారు.

శ్రీ కె. వి. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

కర్నూలు, హిందీ ప్రేమీ మండలి కార్యకారిణీ సమితి సమావేశం

కర్నూలు, సెప్టెంబరు 28: కర్నూలు పట్టణం హిందీ ప్రేమీ మండలి కార్యకారిణిసమితి సమావేశము అధ్యక్షుడు శ్రీ పాళాది రామయ్య (ఎం. ఎల్. సి.) అధ్యక్షతన స్థానిక నెహ్రూమెమోరియల్ హైస్కూలులో జరిగినది.

కార్యదర్శి శ్రీ కె. వి. శివశర్మ అర్థ సంవత్సర నివేదికను సమర్పించారు. పట్టణంలో దక్షిణ భారత హిందీప్రచారకసభ ఆధ్వర్యాన హిందీవిద్య నభ్యసించేవిధంగా ప్రచారం చేయాలని పలువురు వక్తలు అన్నారు. మొన్నటి నుండి ప్రాథమిక నుండి ప్రవీణ వరకు హిందీ తరగతులను కూడా ప్రారంభించినారు. (స్వ. వి.)

శ్రీశైల సాంస్కృతిక సమితి ప్రారంభోత్సవం

శ్రీ శైలం ప్రాజెక్టు, సెప్టెంబరు 29: శ్రీ శైలం జల విద్యుత్ ప్రాజెక్టు ఉద్యోగులు స్థాపించుకున్న శ్రీశైల సాంస్కృతిక సమితి ప్రారంభోత్సవము యీ నెల 17 వ తేదీ రాత్రి జరిగినది. ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎం. ఎ. రహ్మాన్ సభకు అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షులు శ్రీ నందివాడ భీమారావు సమితి ఆశయాలను వివరించారు. ప్రాజెక్టు ఉద్యోగులకు వినోద, విజ్ఞాన ప్రదర్శనం ద్వారా సమితి తోడ్పడగలదన్నారు. సమితి సుప్రతిష్ఠితమైన కళా సంస్థగా రూపొంద గలదని ఆశిస్తున్నామని సభాధ్యక్షులు అన్నారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ సి హెచ్. వీరయ్య సమితి భావి కార్యక్రమాలను వివరించారు.

బహిరంగ రంగస్థల నిర్మాణం యీ వేళాఖరులోగా జరుగ వలెనని సభవారు తీర్మానించారు.

కుమారి వెంకటి నాగేశ్వరి కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. కార్యదర్శి శ్రీ వి. వి. ఎస్. శర్మ వందన సమర్పణ చేశారు.

గ్రామ సహాయినుల శిక్షణ శిబిరం

పుత్తూరు, సెప్టెంబరు 29: పుత్తూరు పంచాయతీ సమితి ఆధ్వర్యమున చిట్టత్తూరు గ్రామంలో యీ నెల 21 నుండి 23 వ తేదీ వరకు గ్రామ సహాయినుల శిక్షణ శిబిరము నిర్వహించబడినది. కాశేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి రాజమ్మ స్వాగత వచనాలు పలికారు. సమితి అధ్యక్షులు శ్రీ కె. చెంచురెడ్డి శిబిరానికి ప్రారంభోత్సవము జరిపారు. శాసన మండలి సభ్యురాలు శ్రీమతి కట్టా సుబ్బమ్మ సభకు అధ్యక్షత వహించారు. శ్రీమతి కనకమ్మ సమ్మేళనపు ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీమతి డా. సి. సావిత్రి, మండల వికాసాధికారి శ్రీ టి. వెంకటేశ్వర్లు ఉపన్యసించారు.

స్నాతకోత్సవ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి రాజమ్మ బహుమతి ప్రదానం చేశారు. శ్రీమతి జి. శాంతమ్మ వందన సమర్పణ చేశారు.

ప్రణాళికలద్వారా సాధించిన అభివృద్ధి

తిరుపతి, తిరచానూరు తిరుమలలో ప్రదర్శనలు

తిరుపతి, సెప్టెంబరు 30: శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవముల సందర్భంగా, భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార శాఖ ఆధ్వర్యమున యీ నెల 17 నుండి 25 వ తేదీ వరకు తిరుపతి, తిరుమల, తిరుచానూరులలో, సంచార ప్రణాళికల ద్వారా వివిధ రంగాలలో సాధింపబడుతున్న పురోభివృద్ధి, జాతీయ సమైక్యత, దేశ రక్షణ మొదలైన విషయములపై ప్రదర్శనలు, పాటకచేరీలు, హరికథలు, బుర్రకథలు, బహిరంగ సభలు నిర్వహించబడినవి.

గుంటూరు శ్రీ లంక వెంకటసుబ్బయ్య శాస్త్రి, భాగవతర్ హరికథలు, హైదరాబాదు శ్రీ జెన్నర్జీరావు వారి బుర్రకథలు, కడప శ్రీ ఎం. బాలసుందరం పార్టీ, తిరుపతి శ్రీ ఎస్. శేషగిరి పార్టీ పాట కచ్చేరీలు వేలాది ప్రజలను ఆకర్షించాయి. సినిమాలలో కొన్ని వినోదాలందుని విదేశీ పర్యటన, ప్రసంచమత మహాసభలలో వారి ఉపన్యాసములు ప్రదర్శన, ఆరోగ్య, విజ్ఞానదాయకమైన చిత్రాలు విద్యా సంబంధములను, ముఖ్యంగా వేలాది యువకులను ఆకర్షించాయి.

పీల్డు ఆఫీసరు (కడప) శ్రీ రమణ, ప్రాంతీయ టూరిస్టు ఆఫీసరు (తిరుపతి) శ్రీ మార్కండేయనారాయణరావుగార్ల యాజమాన్యమున, చిత్తూరు జిల్లా సమాచారశాఖ అధికారి శ్రీ కృష్ణమూర్తి, రేడియో శాఖ చిత్తూరు జిల్లా ఇంజనీరు కృష్ణమూర్తి గార్ల సహకారములోనూ యీ కార్యక్రమమంతా నిర్వహింపబడినది. (స్వ. వి.)

శ్రీ టేశ్ లెహా ఇల్లు సోదా

భోపాల్, అక్టోబరు 1: మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ మూర్బాండ్‌కర్ లేబ్రోగ్రహాన్ని, పోలీసులు సోదా చేశారు.

మాంగనీసు ఖనిజానికి సంబంధించిన కేసు విషయమై తమకు బాలఘాట్‌నుండి వచ్చిన వారెంట్‌ను పురస్కరించుకుని పోలీసు అధికారులు శ్రీ లెబ్రోగ్రహాన్ని సోదా చేయడం జరిగింది. కాని ఈసోదాలో నేరారోపణకు సరైన పత్రాలేవీ పోలీసులకు లభించలేదు.

బాలఘాట్ నుండి వారంటు తీసుకుని వచ్చిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈసోదాకార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థుల్లో స్వసాంస్కృతిక పరిజ్ఞానం ఆవశ్యకత

క్రమశిక్షణారాహిత్యం తొలగించేందుకు రాష్ట్రపతి రాధాకృష్ణన్ సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:

విద్యార్థిలోకంలో కానవస్తున్న క్రమశిక్షణారాహిత్యంపట్ల రాష్ట్రపతి రాధాకృష్ణన్ నిన్న విచారం వెల్లడించారు.

దేశ సంస్కృతి విజ్ఞానాలతాలూకు ప్రాతిపదిక విషయాల పరిజ్ఞానంవారికి లేకపోవటమే ఇందుకు మూలకారణమనీ, వాటిని వారికి బోధించాలనీ రాష్ట్రపతి అఖిలభారత సంస్కృత సాహిత్యసమ్మేళనం స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తూ అన్నారు.

ఈవిద్యాపీఠాన్ని నిర్వహణను ప్రభుత్వం చేపట్టవలసి నట్లుప్రధాని ప్రకటించారు.

ఉత్సవ నిర్వహణ సంఘం అధ్యక్షుడు రాజ ఘనేసింగ్‌రావ్‌గయక్వాడ్ (బరోడా)3500 ఏండ్ల సంస్కృతం దేశంలో ప్రధాన భాషగా వున్నదనీ, దేశసమైక్యతా సాధనలో ఈభాష ప్రముఖ పాత్రను వహించగలదనీ అన్నారు.

బిరుదప్రదానం

ఉత్సవాన్ని ఉపక్రమింపకముందు రాష్ట్రపతి రాధాకృష్ణన్ అయిదుగురు సంస్కృత పండితులను 'విద్యావాచస్పతి' బిరుద ప్రదానం చేశారు. ఈబిరుదు పొందినవారు డాక్టర్ హజిమాసకమూరా (జపాన్) శ్రీ రామనాథ్ దీక్షిత్ (పేదుపేదపండితుడు) శ్రీ విద్యాధర శాస్త్రి, శ్రీ చాలు దేవశాస్త్రి (వ్యాకరణపండితుడు) శ్రీ కె. కె. శాస్త్రి (బహుభాషావేత్త) వీరికి తరాటక పండిత శలువా బహూకరించబడింది. డాక్టర్ హజిమాసకమూరా భారతీయ తత్వశాస్త్రంలో పండితుడు. ఆయన సంస్కృతంలో ఉపన్యసిస్తూ జపాన్‌లో తమ పూర్వీకులు బహుశా బవుద్ధావర్కులు, సుమారు 1300 ఏండ్లక్రితం సంస్కృతభాషాభాషాన్ని ప్రవేశపెట్టారనీ, ఇప్పటికీ బవుద్ధారామాలలో అది కొనసాగుతున్నదనీ చెప్పారు. సంస్కృత భాషకు భారత ప్రభుత్వం చేస్తున్న సేవను ప్రశంసించారు.

సైనిక న్యాయస్థానంచే సుకర్నో విచారణ

వేలాది విద్యార్థుల ఆందోళన

జకార్తా, అక్టోబరు 1: అధ్యక్షుడు సుకర్నోను సైనిక న్యాయస్థానం విచారణ జరపాలని కోరుతూ వేలాది విద్యార్థులు నేడు అధ్యక్షభవనం వెలుపల కోపావేశంతో నినాదాలు చేశారు. అధ్యక్షుడు సుకర్నోను అవమానకరమైన మాటలుగూడా అన్నారు.

విద్యార్థుల ఆందోళన ప్రారంభంకాగానే అధికారులు పొయుధ బలాలను రప్పించి అధ్యక్ష భవనంచుట్టూ వరుసల్లో కాపుదల పెట్టారు.

సుకర్నోపై విచారణ జరపండి," "సుకర్నోపై విచారణ జరపండి", ప్రజల దారిద్ర్యానికి ఆయనే కారకుడు" అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు.

గత అక్టోబర్‌లో విఫలమైన తిరుగుబాటుకు సుకర్నో కుమ్మక్కు ఉన్నట్లు విద్యార్థులు యిదివరకే నిందించి ఉన్నారు. నేడు వారు "లక్షి అధ్యక్ష భవనం నేయించిన తిరుగుబాటే" అని బాహాటంగా నినాదాలు చేశారు.

విద్యార్థులు యిట్లా రెచ్చిపోతూఉండగా అధ్యక్షుడు అరుణ బాగోర్‌లో నివసిస్తూ ప్రశాంతి తీసుకొంటున్నారు.

నే దిక్కున ప్రారంభం అయిన మాజీ విదేశాంగమంత్రి డా. సుబాండ్రియో సైనిక విచారణలో యిచ్చిన న్యాయవాదులు, అయిన తప్పుకు వాయిదాలు కోరారు. వీరిలో ఒక చైనా వ్యాపారి కూడా ఉన్నారు.

అధునాతన జీవిత లక్షణాలయిన శాస్త్రీయ దృక్పథం, సత్యాన్వేషణం, ప్రజాస్వామ్య సిద్ధాంతం, సర్వమత సమానం భారత దేశంలో చరిత్ర అదినుంచీ, మన వేదాలు, ఇతర మతగ్రంథాలు ప్రజాస్వామ్యానికి ప్రతిపాదికలయిన మానవుని అవుత్కృష్టస్థితిని ఉద్ఘాటించి అతడు దైవాంశను సాధించగల సామర్థ్యాలను కూడా వక్కాణించినవి అయనఅన్నారు. మన సంస్కృతీ విజ్ఞానాలు అవగాహనచేసుకోకుండా , వీటిలో మంచి చెడ్డలు అరయకుండా ఎక్కడో మంచివున్నదని పరుగులెత్తడం తగదు అని మనం సాంస్కృతిక, వారు సత్యంలో మంచిని గుర్తించుకోవటం అవసరమనీ ఆయన అన్నారు.

మూడురోజుల పాటూజరిగే ఈఉత్సవాలకు లక్షకు దేశం అంతటి నుంచీనుంచీ ప్రతినిధుల సంస్కృత పండితులు హాజరవుతున్నారు.

ఈఉత్సవాలకు అధ్యక్షనాధిపత్యం వహించవలసిన ప్రధానమంత్రి ఇందిరాగాంధి రాలేకపోయినందున ఆమెఉపన్యాసాన్ని ఢిల్లీ కేంద్ర మంత్రి ఎ. ఎన్. రూహ్ చదివారు.

సంస్కృత భాష విశిష్టతను, ప్రాధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా గ్రహించి వున్నదనీ, ఆ భాషా ప్రచారానికి చేయగలిగిందల్లా చేస్తుందనీ ప్రధాని అన్నారు. సంస్కృత భాషకు ఉజ్జ్వలమైన భవిష్యత్తువున్నదనీ, ఆవిషయంలో ఎట్టి సందేహం అక్కర్లేదనీ అన్నారు.

వర్సిటీ యిలాల్ బహదూర్ శాస్త్రి స్థాపించిన అఖిల భారత సంస్కృత విద్యాపీఠం పేరును శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిరాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠమనీ, మారుస్తున్నట్లూ అన్నారు.

సైన్సుక్లబ్ సమావేశం

రాయదుర్గం, సెప్టెంబరు 29: స్థానిక జిల్లా పరిషత్ హైయర్ సెకండరీ పాఠశాల సైన్సు క్లబ్ సమావేశము మొన్న శ్రీ వై. ఎల్. సత్య విజయం అధ్యక్షతన జరిగినది. జేక్ ట్రయునింగ్ స్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. రాఘవేంద్రరావు, శ్రీ బి. పర్వతప్ప, శ్రీ వై. నరసింహం ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ జయంతి సుదర్శన్ వందన సమర్పణ చేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యంగారి సన్మానం

తిరుపతి, సెప్టెంబరు 30: తిరుపతి సంగీత కళాశాల ప్రిన్సిపాలు సంగీత కళానిధి శ్రీ చిత్తూరు సుబ్రహ్మణ్యం గారి సన్మానసభ శుక్రవారం త్యాగరాజ మండపంలో శ్రీ ఆచంటి జానకిరాం అధ్యక్షతన జరిగింది. ఈ సన్మానమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున, ప్రముఖ కళా, సాహితీ చేతల సన్మానించు పథకం క్రింది చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వై. కృష్ణమూర్తి యేర్పాటు చేశారు. శ్రీరాములు ఆహూతులను పరిచయం చేశారు. సమావేశకర్త శ్రీ కె. వి. నరసింహమూర్తి ఆహ్వాన వచనములు పలికారు.

చిత్తూరు సుబ్రహ్మణ్యంగారి ప్రతిభా విశేషాలను, కర్నాటక సంగీత వ్యాప్తికి దక్షిణ దేశంలో వారు చేసిన కృషిని ప్రశంసిస్తూ తిరుపతిలో ముఖ్యంగా సంగీత కళాశాల స్థానిక త్యాగరాజ సంఘము ద్వారా వీటా కచ్చేరీలు నిర్వహిస్తూ, అందుకు నిష్ణాతులైన విద్వాంసులను తీసుకొచ్చి, తద్వారా తిరుపతిలో సంగీతానికొక సమున్నతస్థానాన్ని నెలకొల్పిన విషయము వివరిస్తూ శ్రీ వి. ఎస్. వెంకటనారాయణ (నెహ్రూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు), శ్రీ ఎం. సదాశివ రెడ్డి ఉపన్యసించారు.

విద్యాశాఖాధికారి కృష్ణమూర్తి ప్రభుత్వం తరపున పట్టు శాలను రు 116 లు నంభావనను బహూకరించారు.

శ్రీ కె. వి. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

కర్నూలు, హిందీ ప్రేమీ మండలి కార్యకారిణీ సమితి సమావేశం

కర్నూలు, సెప్టెంబరు 28: కర్నూలు పట్టణం హిందీ ప్రేమీ మండలి కార్యకారిణిసమితి సమావేశము అధ్యక్షుడు శ్రీ పాళాది రామయ్య (ఎం. ఎల్. సి.) అధ్యక్షతన స్థానిక నెహ్రూమెమోరియల్ హైస్కూలులో జరిగినది.

కార్యదర్శి శ్రీ కె. వి. శివశర్మ అర్థ సంవత్సర నివేదికను సమర్పించారు. పట్టణంలో దక్షిణ భారత హిందీప్రచారకసభ ఆధ్వర్యాన హిందీవిద్య నభ్యసించేవిధంగా ప్రచారం చేయాలని పలువురు వక్తలు అన్నారు. మొన్నటి నుండి ప్రాథమిక నుండి ప్రవీణ వరకు హిందీ తరగతులను కూడా ప్రారంభించినారు. (స్వ. వి.)

శ్రీశైల సాంస్కృతిక సమితి ప్రారంభోత్సవం

శ్రీ శైలం ప్రాజెక్టు, సెప్టెంబరు 29: శ్రీ శైలం జల విద్యుత్ ప్రాజెక్టు ఉద్యోగులు స్థాపించుకున్న శ్రీశైల సాంస్కృతిక సమితి ప్రారంభోత్సవము యీ నెల 17 వ తేదీ రాత్రి జరిగినది. ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎం. ఎ. రహ్మాన్ సభకు అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షులు శ్రీ నందివాడ భీమారావు సమితి ఆశయాలను వివరించారు. ప్రాజెక్టు ఉద్యోగులకు వినోద, విజ్ఞాన ప్రదర్శనం ద్వారా సమితి తోడ్పడగలదన్నారు. సమితి సుప్రతిష్ఠితమైన కళా సంస్థగా రూపొంద గలదని ఆశిస్తున్నామని సభాధ్యక్షులు అన్నారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ సి హెచ్. వీరయ్య సమితి భావి కార్యక్రమాలను వివరించారు.

బహిరంగ రంగస్థల నిర్మాణం యీ వేళాఖరులోగా జరుగ వలెనని సభవారు తీర్మానించారు.

కుమారి వెంకటి నాగేశ్వరి కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. కార్యదర్శి శ్రీ వి. వి. ఎస్. శర్మ వందన సమర్పణ చేశారు.

గ్రామ సహాయినుల శిక్షణ శిబిరం

పుత్తూరు, సెప్టెంబరు 29: పుత్తూరు పంచాయతీ సమితి ఆధ్వర్యమున చిట్టత్తూరు గ్రామంలో యీ నెల 21 నుండి 23 వ తేదీ వరకు గ్రామ సహాయినుల శిక్షణ శిబిరము నిర్వహించబడినది. కాశేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి రాజమ్మ స్వాగత వచనాలు పలికారు. సమితి అధ్యక్షులు శ్రీ కె. చెంచురెడ్డి శిబిరానికి ప్రారంభోత్స

ఇవి చదివేరా?

విద్యాదర్శిని:- మీ పిల్లల బాగుకు పనికివచ్చే కొన్ని చందల ఉపయోగ విద్యా వివరాలు రూ.3-50

చేతిపస్తులు:- ధనసంపాదనకు పనికివచ్చే అనేక చందా... రూ. చదువుకులుచేసేసులభ మార్గాలు రూ.3-50

మంత్ర-యంత్ర-మాకోర్కెలు సిద్ధింపజేసే అనేకమంత్రాలు వాటిగొప్పరహస్యాలు, సాధన మార్గాలు. రూ. 3-50

జీవిత రహస్యాలు:- మీదాంపత్యసుఖానికివెంటనే తెలుసుకోదగ్గ అనేక కామ సూత్రాలు. రూ. 3-50

యువతి-స్త్రీలనుగురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కుతూహల విషయాలు. రూ. 3-50

సంతానము:- అవసరం లేనపుడు గర్భం రాకుండా 60 నమీన సులభ మార్గాలు రూ.3-50

పోస్టుఖర్చులుచితం దేశసేవ ప్రచురణలు,ఏలూరు, ఆంధ్రకు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా పంపబడును

Student SPECIAL

మోహన్ షూ కంపెనీ (రిజిస్టర్డ్)

గాంధీనగరం, విజయవాడ-3.

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతిక్ డాక్టర్లుగా రిజిస్ట్రేషను నకై హిందీ లేక ఇంగ్లీషులో వాకుకు వ్రాయండి.

Board of Homeopathic Practitioners, Punjab, Fazilka (Punjab)

కావలెను

విశాల ఐ. ఎల్. టి. డి. కంపెనీ లిమిటెడ్ వారికి తగినవర్తకుల చిల్లింగ్ కాంట్రాక్టర్లు కావలెను. కాంట్రాక్టు పని విలువ నుమారు 3 లక్షలు. ధరావత్తు చెల్లించవలెను. కాంట్రాక్టు చేయగోరువారు ఏరియా ఇంజనీర్‌ను వెంటనే సంప్రదించవచ్చును.

డాక్టర్ వృత్తి చేయండి!

విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్ ద్వారా హోమియోపతిలో మూడు గొప్ప డిగ్రీలు M. D. H. M.Sc., (Homeo Gold Medalist,) గవర్నమెంటు గుర్తించిన కాలేజిద్వారాపొంది పేరు,డబ్బునంపాదించండి.ఉచితప్రాస్పెక్టస్‌కు వ్రాయండి. INDIAN HOMOEOPATHIC COLLEGE P.B. 89, (A.P.) Jullundur City.

సపత్ లోషన్

తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన మరియు పేరుగాంచిన మందు.

SAPAT & CO., BOMBAY 2.

(ఈపాటు విలువ హెచ్చించరాదు ఎలాగ)

అధిక ఉత్పత్తి ద్వారా ఐశ్వర్యము కలుగుతుంది

పొలములలోను, కార్ఖానాలలోను జనులు అధిక ఉత్పత్తిచేయుటకు ప్రభుత్వము వీలుకలుగచేయాలి

ఆర్థిక వ్యవహారములలో తక్కువ నిర్బంధములుండాలి

ప్రభుత్వపు ఖర్చులలో ఎక్కువ నిర్బంధములుండాలి

పరిశ్రమ మరియు వ్యాపారము పోటీగల మార్కెట్లలో నెగ్గడము నేర్చుకోవాలి

పనివారు కూడ వారి కాలమును హెచ్చు ఉత్పత్తిచేయుటకు వినియోగించాలి

వేరే విధముగా ఎలా

అధిక ఉత్పత్తి చేయగలము

ఉన్నవాటిని జాగ్రత్తగా మార్పులుచేసి వాడుకోవాలి

కొత్త సరకులను